

# స్త్రీనిధి రుణాల రికవరీ విషయంలో నిర్లక్ష్యం చేయరాదు

నల్లగొండ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

2లో...


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 22, మార్చి 2023 16 పేజీలు







# షడ్రుచుల సమ్మేళనం



నడిగూడెం, ప్రభాతవార్త :ఉత్తరాయణ, దక్షిణాయ ద్వయ సంయుతం కాగా ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. చైత్ర శుద్ధ పాడ్యమి రోజు ఉగాది వస్తుంది. తెలుగు సంవత్సరంలో రాశి ఫలాలు, గ్రహ స్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుని గ్రహ శాంతులు లాంటివి జరిపించుకుని సుఖంగా ఉండేందుకు పంచాంగ శ్రవణం చేస్తారు. గ్రామాల్లోని ఆలయాల్లో ముఖ్యమైన స్థలాల్లో పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం పంచాంగ శ్రవణాన్ని నిర్వహిస్తారు.

2లో...




## నేడు శోభకృత్ నామ సంవత్సర ఉగాది

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగాపంచాంగ శ్రవణం నిర్వహణకు ఏర్పాట్లు



















# చకిలం భవిష్యత్తు అడుగులు ఎటువైపో..?

- కాంగ్రెస్సా..బిజెపినా.. అంతర్మథనంలో అనిల్‌కుమార్
- నల్లగొండ నియోజకవర్గంలో గ్రామాల్లో పర్యటనలు
- అనుచరులతో సమాలోచనలు
- తన కేడర్ నుంచి కాంగ్రెస్‌లో చేరాలనే సూచన
- ఎంఎల్ఏ లేదా ఎంపి టిక్కెట్‌పై హామీ ఇస్తే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమంటున్న అనిల్‌కుమార్

2లో...









# షడ్రుచుల సమ్మేళనం

(మొదటి పేజీ తరువాయి..)

నూతన స ంవత్సరంలో తమ జాతకం, రాశి ఫలాలు ఎలా ఉండనున్నాయో ఆలయాల్లో అర్చకులను అడిగి తెలుసుకుంటారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్యావతారం ధరించిన విష్ణువు అతనిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంలో ఉగాది ఆచరణలోకి వచ్చిందని పురాణాలు పేర్కొంటున్నాయి. శాలివాహనుడు పట్టాభిషిక్తుడు అయిన రోజు ఉగాది పర్వదినంగా జరుపుకుంటారని మరో కథ చెబుతుంది. చైత్రశుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మదేవుడు సృష్టిని సృష్టించాడని పేర్కొంటున్నారు. ఉగాది యుగాది రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. యుగ అంటే నక్షత్ర గమనం. నక్ష త్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైన రోజే ఉగాది. ఉగాది పండుగ రోజు ఇళ్ల గుమ్మాలను మామిడి ఆకులతో అలంకరిస్తారు. వాకిళ్లను శుభ్రపర్చుకుంటారు. తలంటుస్నానాలను ఆచరించి కొత్త బట్టలు ధరిస్తారు. కొత్త పనులు ప్రారంభిస్తారు. తిథి, వారం, నక్షత్రం, యోగం, కారణం ఐదు అంశాల గురించి పంచాంగ శ్రవణంలో ప్రస్తావిస్తారు. కవి సమ్మేళనాలు కూడా నిర్వహిస్తారు. కవులు కవితలు, పద్యాలు పాడుతారు. వ్యాపారస్తులు కొత్త దస్త్రాలను ప్రారంభిస్తారు. కొందరు కొత్త వాహనాలను కొనుగోలు చేసుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తలంటుస్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శిస్తారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఇళ్లల్లో షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఉగాది పచ్చడిని సేవిస్తారు. మానవుడి జీవితంలో జరిగే అనుభవాలను ఈ పచ్చడి సూచిస్తుంది. బెల్లం, ఉప్పు. వేప పూత, చింతపండు, పచ్చి మామిడి కాయల ముక్కలు, కారంతో కూడిన ఉగాది పచ్చడిని తయారు చేసి భగవంతుడికి నైవేద్యంగా పెట్టి సేవిస్తారు. బెల్లం ఆనందానికి ప్రతీక. ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతాలు, వేప పూత భాద కలిగించే అనుభవాలకు గుర్తు. చింతపండు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు ప్రతీక. మామిడికాయ ముక్కలు కొత్త సవాళ్లు. కారం సహనం కోల్పోయేటటువంటి పరిస్థితులకు గుర్తుగా నిలుస్తాయి. శోభకృత్ నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్నారు. కొత్త తెలుగు సంవత్సరంలో అన్ని శుభాకాలు జరగాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తారు. ఇదిలా ఉండగా షడ్రుచుల సమ్మేళనంలో భాగంగా వేప పూతను వాడుతారు. ఈ ఏడాది వేప చెట్లు ఎండిపోయి వేప పూత కరువైన పరిస్థితి ఏర్పడింది. చాలా చోట్ల వేప పూత రాలిపోయింది. కొన్ని చోట్ల వేప చెట్లు



పూర్తిగా ఎండిపోయాయి. షడ్రుచులకు సంబంధించి ఒక్కొక్కటి ఒక్కొక్క అంశం గురించి తెలియజేస్తుంది. వివిధ రాజకీయ పక్షాల నాయకులు కూడా తమ తమ పార్టీ కార్యాలయాల్లో పంచాంగ శ్రవణ నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. కొత్త తెలుగు సంవత్సరంలో తమ రాజకీయ పార్టీల భవిష్యత్ ఎలా ఉండనుందో తమకు రాజకీయంగా అనుకూల వాతావరణం ఉందా తదితర విషయాలను వేదపండితులు చెప్పే పంచాంగ శ్రవణం ద్వారా తెలుసుకోనున్నారు. ఏది ఏమైనప్పటికీ తెలుగు స ంవత్సరం ఉగాదిని అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు పంచాంగ శ్రవణం నిర్వహించేందుకు గ్రామాల్లో ఆలయాలను ముస్తాబు చేశారు. గ్రామాల్లో ఎక్కువ శాతం ఆలయాల్లోనే పంచాంగ శ్రవణం నిర్వహించిన అనంతరం భగవంతుని కృపకు పాత్రులై తీర్థప్రసాదాలను స్వీకరిస్తారు.



# స్త్రీనిధి రుణాల రికవరీ విషయంలో నిర్లక్ష్యం చేయరాదు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్ సమావేశ మందిరంలో సెర్పుకు సంబంధించిన డి.పి.ఎంలు, ఎ.పి.ఎంలు, సి.సిలు స్త్రీనిధి సిబ్బందితో స్త్రీనిధి బ్యాంకు లీకేజీ, పి.ఎం.ఎఫ్.ఎం.ఈ., ఫార్మ్, ఐ.బి. ఇనిస్ట్యూషన్ బిల్డింగ్, డి.పి.ఆర్, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్త్రీనిధి ఋణాల నగదు రికవరీ చేసేందుకు ఉన్నతాధికారులు శ్రీకారం చుట్టినందున క్షేత్రస్థాయి సిబ్బంది తగు చర్యలు తీసుకుని వేగంగా రికవరీ చేయాలని ఆయన తెలిపారు. స్త్రీనిధి గ్రూప్ సభ్యులతో సమావేశాలు నిర్వహించి, స్త్రీనిధి గ్రూపు సభ్యులలో ఇప్పటి వరకు తీసుకున్న రుణం ఎంత, ఎంతమొత్తం రుణం కట్టారు? ఇంకా ఎంత రుణం కట్టాలన్న విషయాలు తెలుసుకొని పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు డి.ఆర్.డి.ఓకు పంపించాలని ఆయన కోరారు. రుణాల వసూలు చేస్తుండటంతో ఇతర గ్రూపుల్లోని సభ్యులు కూడా అప్రమత్తమై వారు కూడా రికవరీ సహకరిస్తానని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో సిసిలు, ఎపిఎంలు ప్రముఖపాత్ర వహించాలని, అదే విధంగా సిసి నుండి డిఆర్డిఓ వరకు అందరు కలిసికట్టుగా సమన్వయంతో పని చేసి రికవరీ ఎక్కువ మొత్తంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అడవిదేవులపల్లికి ప్రత్యేక్షంగా వెళ్లి అక్కడి పరిస్థితులపై చర్చించి తనకు పూర్తి సమాచారం అందజేయాలని కలెక్టర్ డిఆర్డిఓను ఆదేశించారు. సిబ్బందితో సమీక్షించి ఎప్పటికప్పుడు పని తీరు మెరుగుపరచాలని అన్నారు. ముఖ్యంగా ఒక యూనిట్వైజ్గా ఎంత ఎన్పిఏ ఉన్నది. అదే విధంగా బ్యాంకుల వారిగా ఎంత ఎన్పిఏ ఉన్నదో ఆయా వివరాలను ధృవీకరించుకొని డి.ఆర్.డి.ఓకు వెంటనే పంపించాలని ఆయన తెలిపారు. ఎన్.పి.ఏ కి సంబంధించిన పర్సెంటేజ్ వివరాలు ఎప్పటికప్పుడు తనకు వాట్సప్ పంపించాలని డిఆర్డివోను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలను డిఆర్డిఓ దృష్టికి తేవాలని వారు వెంటనే ఒక టీమ్ను పంపించి తగు చర్యలు తీసుకునేలా కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈనెల 23వ తేదిన రికవరీలో వెనుకబడిన మండలాలు, గ్రామాలకు చెందిన ముఖ్యమైన సిబ్బంది జిల్లా కేంద్రానికి పిలిపించాలని డిఆర్డివోను ఆదేశించారు. ఏప్రిల్ 1వ తేదిన మళ్ళీ సమీక్ష ఉంటుందని ఈలోగా పనితీరు మెరుగుపడాలని లేకుంటే కఠిణ చర్యలు తప్పవని ఆయన అన్నారు. ఇదే స్ఫూర్తితో మన జిల్లాను రాబోయే కాలంలో పురోభివృద్ధి సాధించడానికి అందరు సమిష్టి బాధ్యతతో పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కాళిందిని, స్త్రీనిధి జోనల్ మేనేజర్ అనంతకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# చకిలం భవిష్యత్తు అడుగులు ఎటువైపో..?

ప్రభాతవార్త-నల్లగొండ





ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలను శాసించిన దివంగత చకిలం శ్రీనివాసరావు పంతులు రాజకీయ వారసుడిగా తగిన పదవులు అందుకోవడంలో విఫలమైన చకిలం అనిల్ కుమార్ భవిష్యత్తులోనైనా ఆశించిన లక్ష్యాలు సాధించాలన్న కసితో ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసినప్పటికీ, వరుసగా రెండు పర్యాయాలు ప్రభుత్వం అధికారంలో ఉన్నా తగిన గౌరవం పదవులు దక్కలేదన్న నిరాశతో ఆ పార్టీతో 22ఏళ్ల సుదీర్ఘ అనుబంధాన్ని తెంచేసుకున్న చకిలం అనిల్ కుమార్ భవిష్యత్తు రాజకీయ అడుగులు ఏ పార్టీ వైపు వేయాలన్న నిర్ణయంపై మల్లగుల్లాలు పడుతున్నారు.

అనిల్ను పార్టీలో చేర్చుకునేందుకు కాంగ్రెస్, బిజెపిలు ప్రయత్నాలు...

బిఆర్ఎస్కు రాజీనామా చేసిన అనిల్తో ఇప్పటికే అటు బిజెపి నాయకత్వం, ఇటు కాంగ్రెస్ నాయకత్వం తమ పార్టీల్లోకి ఆహ్వానిస్తూ సంప్రదింపులు ఆరంభించినట్లు తెలుస్తుంది. చకిలం శ్రీనివాసరావు కుటుంబ రాజకీయ వారసత్వ నేపథ్యంతో పాటు తెలంగాణ ఉద్యమంలో, బిఆర్ఎస్ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన రాజకీయ నేపథ్యంతో ఏర్పడిన బలమైన అనుచరణ గణం ఉన్న అనిల్ కుమార్ను తమపార్టీలో చేర్చుకునేందుకు బిజెపి, కాంగ్రెస్లు ఆసక్తి చూపుతున్నాయి. అందుకోసం ఆయా పార్టీల ముఖ్య నాయకులు ప్రయత్నాలు మొదలుపెట్టారు.

### 22ఏళ్ల బిఆర్ఎస్తో బంధాన్ని తెంచుకున్న చకిలం...

చకిలం అనిల్ కుమార్ కాంగ్రెస్ నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా ఆనాడు బిఆర్ఎస్లో చేరారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, పార్టీ విస్తరణలో అనిల్ కుమార్ కీలక భూమిక పోషించారు. 22ఏళ్లుగా బిఆర్ఎస్లో పనిచేసిన అనిల్ కుమార్ ప్రతిఎన్నికల్లో కూడా నల్లగొండ అసెంబ్లీ టిక్కెట్ ఆశించి నిరాశ చెందారు. గత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నుంచి వచ్చిన కంచర్ల భూపాల్రెడ్డిని గెలిపించిన పక్షంలో ఎంఎల్సి పదవి ఇస్తానని స్వయంగా సిఎం కెసిఆర్ ప్రగతి భవన్కు పిలిపించుకొని హామీ ఇవ్వడంతో ఆయన ఆ ఎన్నికల్లో కంచర్ల గెలుపు కోసం పనిచేశారు. అయినప్పటికీ ఎంఎల్సి పదవి కోసం ఆయన చేసిన నిరీక్షణ ఫలించకపోవడం, సిఎం కెసిఆర్ తనకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడు. ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో సదస్సులు, తన తండ్రి దివంగత చకిలం శ్రీనివాసరావు పంతులు శత జయంతి సదస్సుల ద్వారా ఎంఎల్సి పదవి సాధన దిశగా అనిల్ కుమార్ బిఆర్ఎస్ అధిష్టానంపై ఒత్తిడి పెంచారు. పార్టీ అధినేత సిఎం కెసిఆర్ మాత్రం మరోసారి కూడా ఎంఎల్సి పదవుల ఎంపికలో అనిల్ కుమార్ పేరును పరిశీలనలోకి తీసుకోకపోవడంతో తనకు తన గులాబీ పార్టీలో రాజకీయ భవిష్యత్తు లేదని భావించారు. తీవ్రమనస్థాపానికి గురై అనిల్ కుమార్ బిఆర్ఎస్ పార్టీకి గుడ్బై చెప్పారు.

### కాంగ్రెస్సా..బిజెపినా..అంతర్మథనం...

జిల్లా రాజకీయ చరిత్రలో కాంగ్రెస్ ఉద్దండ నేతల్లో ఒకడిగా పేరొందిన తన తండ్రి శ్రీనివాసరావు పంతులు వారసుడిగా తాను తిరిగి కాంగ్రెస్లో చేరడానికి అనిల్ కుమార్ అధికంగా మొగ్గుచూపుతున్నారు. రానున్న రోజుల్ల రాష్ట్రంలో అధికార సాధన దిశగా బిజెపితో పోల్చితే కాంగ్రెస్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని నమ్ముతున్న అనిల్కుమార్ ఆపార్టీలో చేరేందుకు సానుకూలంగా ఉన్నారని తెలుస్తుంది. అయితే ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీలో ఆపార్టీ అధినేత సిఎం కెసిఆర్ తనకు ఎంఎల్ఎ టికెట్, ఎంఎల్సి పదవిపై స్వయంగా ఇచ్చిన వాగ్ధానాలను, హామీలను నమ్మి 22ఏళ్లుగా మోసపోయానంటున్న అనిల్ కుమార్ ఇప్పుడు రేవంత్రెడ్డి హామీని నమ్మి కాంగ్రెస్లో చేరితే మళ్లీ తన విషయంలో పాత కథనే పునరావృతం అవుతుందా అన్న సందేహాలు కాంగ్రెస్లో చేరికపై అనిల్ను అయోమయానికి గురిచేస్తున్నాయి. అదీగాక నల్లగొండ అసెంబ్లీ సెగ్మెంట్ రాజకీయాల్లో ఆపార్టీ సీనియర్ నేతగా ఉన్న మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వచ్చే ఎన్నికల్లో తాను మరోసారి ఇక్కడి నుండే పోటీ చేస్తానంటూ ఇప్పటికే ప్రకటించారు. వెంకటరెడ్డి కాకపోతే దుబ్బాక నర్సింహారెడ్డి కూడా కాంగ్రెస్ టిక్కెట్ రేసులో ఉండనే ఉన్నారు. వారిద్దరినీ కాదని అనిల్కు కాంగ్రెస్ నుంచి ఈ సీట్లో టికెట్ దొరకడం అసాధ్యంగానే కనిపిస్తుంది. ఇక బిజెపిలో చేరితే కాంగ్రెస్ నేపథ్యం నుండి వచ్చిన తాను, తన వర్గం ఆపార్టీలో ఇముడగలుగుతారా లేదా అన్న సందేహం అనిల్ను ఆలోచనలో పడేస్తుంది. ఈనేపథ్యంలో కాంగ్రెస్లో చేరాలా..బిజెపిలో చేరాలా.. అన్న మీమాంస అనిల్ను అంతర్మథనానికి గురిచేస్తుంది.

### అనుచరగణంతో అనిల్ కుమార్ సమాలోచనలు...

బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం సీనియర్ నేత చకిలం అనిల్కుమార్ భవిష్యత్తులో ఏ పార్టీలోకి వెళ్లాలన్న దానిపై నియోజకవర్గంలోని తన అభిమానులు అనుచరుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. తాను ఏపార్టీలో చేరితే తన రాజకీయ ఆశయాలు నెరవేరుతాయన్న దానిపై అనుచరులు, మద్ధతుదారులతో అనిల్కుమార్ సమాలోచనలు సాగిస్తున్నారు. మూడునాలుగు రోజులుగా ఆయన నియోజకవర్గంబలోని పలు గ్రామాల్లో పర్యటనలు సాగించారు. నల్లగొండ మండలం పెద్దసూరారం, కనగల్ మండలం జి.ఎడవెల్లిలో, తిప్పర్తిలో పర్యటించిన అనిల్కుమార్ ఆ గ్రామాల్లోని అనుచరులు, అభిమానులతో భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై మంతనాలు చేశారు. ఏ పార్టీలో చేరితే బాగుంటుందన్న అభిప్రాయాలు తీసుకున్నారు. తన కేడర్ నుంచి ఎక్కువగా కాంగ్రెస్ వైపు వెళ్లాలన్న సూచనలు అనిల్కు అందినట్లు తెలుస్తోంది. నల్లగొండ అసెంబ్లీ సెగ్మెంట్ కాంగ్రెస్ టికెట్ లేదా పార్లమెంట్ టికెట్పై తనకు స్పష్టమైన హామీ కాంగ్రెస్ అధిష్టానం నుంచి లేదా రేవంత్రెడ్డి నుంచి వస్తే తాను కాంగ్రెస్లో చేరేందుకు సిద్దమేనంటూ ఆయన తాజాగా వ్యాఖ్యానించారు. భవిష్యత్తు రాజకీయ అడుగులపై నెలకొన్న అనిశ్చితికి తెరదించి చివరకు ఏ పార్టీవైపు అనిల్కుమార్ మొగ్గు చూపుతాన్న అంశం నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

# కేంద్ర హామీలు అమలయ్యేది ఎన్నడు

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్**

*హుజూర్‌నగర్ మార్చి 21 ప్రభాతవార్త*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో తెలంగాణ రాష్ట్రానికి కేం ద్రం ఇచ్చిన హామీలు అమలయ్యేది ఎన్నడు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ ప్రశ్నించారు. మంగళ వారం సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ హామీ లన్నీ అటకెక్కాయి తప్ప అమలుకు నోచుకోలేదని తెలిపారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట్ రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన విశ్వవిద్యాలయంలాంటి హామీ లన్నీ హామీలుగా మారిపోయాయి అన్నారు.



రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలను అమలు చేయాలని ఈనెల 25నుండి సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 12 రోజులపాటు కొనసాగే ఈ యాత్రలో సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏప్రిల్ 14 నుండి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చేపట్టే సిపిఐ ప్రజాపోరు యాత్రను ఏడు మండలాల్లో విజయవంతం చేసేందుకు సమాయత్త మవుతున్నా మన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉస్తేల సృజన, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, ధూళిపాళ ధనుంజయనాయుడు, పోకల వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి, ఉస్తేల నారాయణరెడ్డి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు దొంతగాని సత్యనారాయణ, అమరవరపు పున్నయ్య, రవి, యల్లావుల రమేష్, ఉప్పతల కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*నేరేడుచర్లటౌన్ మార్చి 21 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్య క్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, 8వ వార్డు కౌన్సిలర్ కొడమగుండ్ల సరితలు కోరారు. మంగళవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని 8వవార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్నవారికి వయసుతో సంబంధం లేకుండా గ్రామ గ్రామాన ప్రతి వార్డులో కంటి వెలుగు శిబిరాలు ఏరా ్పటు చేసి పరీక్షలు జరిపి అవసరమైన వారికి కండ్ల అద్దాలు ఇస్తున్నారని, ఆపరేషన్లు అవసరమైన వారికి చేయించడం జరుగు తుందని పేర్కొన్నారు. 8వ వార్డులో ఈనెల 21 నుండి 24వరకు కంటి పరీక్షలు జరుపుతారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో వైద్య ఆరోగ్యసిబ్బంది శ్యాంసుందర్‌రెడ్డి, నాగిని, సునిత, రేణుక, రాజేశ్వరి, విజయనిర్మల, సరిత, విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ పరిరక్షణ కోసమే జన చైతన్య యాత్రలు

**- సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి**

*నేరేడుచర్లటౌన్ మార్చి 21 ప్రభాతవార్త*

ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయ పరిరక్షణ కోసం చేపట్టిన జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్లలోని అరిబండి భవన్‌లో నిర్వహించిన సిపిఎం పార్టీ నేరేడుచర్ల పట్టణ, మండల కమిటీల విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎంపార్టీ జన చైతన్యయాత్రలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ



ప్రజలపై భారాలు మోపుతూ దేశం అంటే అంబానీ, ఆదానీల సొత్తులాగా మార్చేశారని, ప్రభుత్వరంగ సంస్థలను కార్పోరేట్లకు విక్రయిస్తున్నారని విమర్శించారు. ప్రమాదకరమైన విద్యుత్ చట్టాలను అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నారని, ప్రతి సంవత్సరం మోడీ విధానాల వలన ప్రతి సంవత్సరం 12,600 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, ఏకకాలంలో రుణమాఫీలు చేయాలని డిమాండ్ చేశారు. 2006 అటవీహక్కు చట్టం ప్రకారం హక్కుపత్రాలు ఇవ్వాలని రైతాంగం కోరుతున్నప్పటికీ కేంద్రం పటి ్టంచుకోవడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు కొడమగుండ్ల నగేష్, సిహెచ్.నర్సయ్య, మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సిపిఎం నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, కట్ట మధు, మర్రి నాగేశ్వరరావు, అల్వాల శ్రీధర్, ముశం నర్సింహ, మామిడి నాగసైదులు, బుడిగె ధనుంజయ, వాసా సంపత్, అప్పారావు, ఆనగంటి మీనయ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

*నేరేడుచర్లరూరల్ మార్చి 21 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న, సోమారం, మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు నారాయణ కార్పోరేట్ విద్యాసంస్థలు అందించిన స్టడీ మెటీరియల్‌ను మంగళ వారం క్రాంతినికేతన్‌సంస్థ చైర్మన్ సుంకరి క్రాంతికుమార్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థు లకు నారాయణ విద్యాసంస్థల ఏజీఎం దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి సహకారంతో 10వ తరగతి అన్ని సబ్జెక్ట్‌ల ఆబ్జెక్టివ్‌తో కూడిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్త మ మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

**- ప్రత్యేక అధికారి మెప్మా పిడి శ్రీపాద**

*నేరేడుచర్లటౌన్ మార్చి 21 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలి ్టలో నూరుశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని మెప్మా పిడి, ప్రత్యేక అధికారి శ్రీపాదఆదేశించారు. ఆయన నేరేడుచర్ల మున్సిపాల్టీ కారా ్యలయంలో ఇంటి పన్నుల వసూళ్లపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు 73శాతం ఇంటిపను ్నలు వసూలైనట్లు, మిగతా లక్ష్యాన్ని పూర్తి చేయాలనిఅన్నారు. ఏదైనా కూల్చివేసిన ఇండ్లకు ఇంటి పన్ను బకాయి ఉన్నట్లయితే ఆ యజమానులు బకాయి ఉన్న ఇంటి పన్నులు చెల్లించి కూల్చివేతకు దరఖాస్తు చేసుకుంటే పన్ను తొలగించి విఎల్‌పికు మార్చే అవకాశం ఉన్నందున గృహస్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థికసంఘం నిధులు విడుదల కావాలంటే 2021-2022 ఆర్థిక సంవత్సరంలో వసూలు చేసిన ఇంటి పన్నుల మొత్తం కంటే 6.06 శాతం అధికంగా 2022-2023 ఆర్థికసంవత్సరంలో వసూలు చేయాలి ్సి ఉండగా ఈ లక్ష్యాన్ని సాధించడం పట్ల అభినందించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు, జూనియర్ అసిస ్టంట్లు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 21 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో27వ వార్డులో నిర్వహించిన రెండవ విడత కంటి వెలుగు కార్య క్రమాన్ని ఆ వార్డు కౌన్సిలర్ యరగాని గురవయ్య గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కంటి వెలుగు కార ్యక్రమంలో కండ్లను పరీక్షించి దృష్టిలోపం ఉన్నవారికి కండ్ల అద్దాలను అందిస్తారని, ఇంకా ఏమైనా కంటి సమస్యలు ఉన్న వారికి సంబంధించిన వైద్యం కూడా ప్రభుత్వమే అందిస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, గంగరాజు, యరగాని సత్యనారాయణ, బెల్లంకొండ ఎల్లయ్య, రమేష్, మండల వైద్యాధికారి డాక్టర్ సన,కంటి వెలుగు వైదా ్యధికారి సిహెచ్.సృజన, హెచ్ఈవో ప్రభాకర్, ఆప్తమెట్రిస్ట్ స్వాతి, డీఈవో పావని, ఏఎన్ఎం కవిత, ఆశాలు సుశీల, జ్యోతి, ఉష, వెంకటరమణ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొనా ్నరు.

## నిరుపేదలందరికీ డబల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించాలి

*మేళ్లచెరువు మార్చి 21 ప్రభాతవార్త*




మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన మండలస్థాయి సిపిఎం సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలందరికీ డబల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వా న్ని కోరారు. హుజూర్‌నగర్‌లో జరుగు జన చైతన్యయా త్ర బహిరంగ సభలో భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వాల్ పోస్టర్లను, కరప త్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశ ంలో గుండు సైదులు, స్వామి, శంకర్, సైదా, రాము, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, వీర స్వామి, జగన్‌తో పాటు అన్ని గ్రామాల నాయకులు, అధిక సంఖ ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు

*నేరేడుచర్లరూరల్ మార్చి 21 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామ పంచాయితీకి రూ.20లక్షలు ఎన్ఆర్ఈజిఎస్ నుండి మంజూరైనట్లు సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి తెలిపారు. 1993లో నిర్మించిన గ్రామపంచాయితీ భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దాత వల్లంశెట్ల రాజేశ్వరరావు గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా అందజేశారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

చిట్యాల, మార్చి 21 ప్రభాతవార్త



కేంద్రం అవలంభిస్తున్న కార్పోరేట్ అనుకూల విధానాలను, రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐ టియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో ఏప్రిల్ 5న తలపెట్టిన ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వెంకన్న పిలుపు నిచ్చారు. మంగళవారం ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, రత్నం యాదయ్య, వడ్డేపల్లి శంకర్, నాగిల్ల మహేష్, బాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

చిట్యాల, మార్చి 21 ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీ 3వ వార్డుకు చెందిన రొక్కం కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దశ దినకర్మ కోసం రెడ్డి యువజన సంఘం ఆధ్వ ర్యంలో కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు విమలమ్మ, కిరణ్‌రెడ్డిలకు రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి యువజన సంక్షేమ సంఘం నాయకులు బొబ్బిలి శివశంకర్‌రెడ్డి, తోకల నరేందర్‌రెడ్డి, వర కాంతం భాస్కర్‌రెడ్డి, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, సామ రామకృష్ణారెడ్డి, కల్లెం మోహన్‌రెడ్డి, ఎలిమినేటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల, మార్చి 21 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డుకు చెందిన రొక్కం కృష్ణారెడ్డి అనారోగ్యంతో రోజుల క్రితం మృతి చెందాడు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మెండే సైదులు, పొన్నం లక్ష్మయ్యగౌడ్, వరకాంతం నరేందర్‌రెడ్డి, సామ వెంకట్‌రెడ్డి, గంటా శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, సామ రామకృష్ణారెడ్డి, ఎలిమినేటి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం కోసం ధరఖాస్తులు చేసుకోవాలి

చిట్యాల, మార్చి 21 ప్రభాతవార్త

అకాల వర్షం, వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులు ధరఖాస్తులు చేసుకోవాలని నియోజకవర్గ ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్ రైతులకు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉద్యాన పంటలైన నిమ్మ, మామిడి, కూరగాయల పంటలు వడగండ్ల వానకు భారీ నష్టం జరిగిందని తెలిపారు. నష్టపోయిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంకు అకౌంట్‌లతో పాటు నష్టపోయిన పంట ఫోటోలను జతపరుస్తూ ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## స్వచ్ఛభారత్ మిషన్‌పై శిక్షణ కార్యక్రమం

నిడమనూరు, మార్చి 21 ప్రభాతవార్త



మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ నల్లగొండ ఆధ్వర్యంలో ఒడిఎఫ్ ఫేజ్ – 2 శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సామాజిక చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఐదు విభాగాలుగా ఏర్పాటు చేసి ఐదు వార్డుల్లో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. టీమ్ సభ్యులు చార్టు మీద సమస్యను గుర్తించారు. గ్రామ పారిశుద్య ప్రణాళికలో పొందుపర్చి పారిశుద్య ప్రణాళికను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ జి. శంకర్‌బాబు, ఎంపీడీవో ప్రేమ్‌కుమార్, ఎంపీవో రామలింగయ్య, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు, సంఘ బంధం సభ్యులు, విఓఎలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలోనే మైనార్టీలకు న్యాయం

నిడమనూరు, మార్చి 21 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పాలనలోనే మైనార్టీలకు న్యాయం జరిగిందని మండల కోఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వాల కంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోనే మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. సీఎం కెసిఆర్ రంజాన్ పండుగకు రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందు, మోజాం ఇమామ్ గౌరవ వేతనంతో పాటు మైనార్టీ గురుకుల పాఠశాలలు, ఆడబిడ్డల పెళ్లికి షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మైనార్టీ కుటుంబాలకు పెద్దగా నిలిచారన్నారు. రంజాన్ మాసంలో ప్రభుత్వ అధికారులకు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, బోర్డ్స్, పబ్లిక్ సెక్టార్ వర్కర్స్, స్కూల్స్ సమయపాలన తగ్గించి రంజాన్ దీక్షలో పాల్గొనే విధంగా వెసులుబాటు కల్పించినందుకు సీఎంగా కెసిఆర్, సిఎస్ శాంతికుమారిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగి ఆత్మహత్య ఘటనపై ఉద్యోగుల నిరసన

శాలిగౌరారం, మార్చి 21 ప్రభాతవార్త



బొమ్మరబోయిన పుష్ప(కారోబార్) ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై మండల గ్రామపంచాయితీ సిబ్బంది మంగళవారం నల్లబ్యాడ్జీలతో మండల పరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. చందూరు మండలం కస్నాల గ్రామపంచాయితీ కారోబార్ బొమ్మర బోయిన పుష్ప అదే గ్రామానికి చెందిన జోగు వెంకన్న వేధించి నందున ఆమె మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు వీరయ్య, అధ్య క్షుడు సాయిలు, నర్సయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, వెంకన్న, అంజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

మునుగోడు, మార్చి 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని చొల్లేడు గ్రామానికి చెందిన కొక రాములు అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ జనిగల మహేశ్వరి సైదులు మంగళవారం ఆయన పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం తరపున వచ్చే పథకాలు అందజేసి లబ్ధి చేకూర్చే విధంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యేసు కాశయ్య, ముప్పా వెంకట్‌రెడ్డి, బుడిగపాక అంజయ్య, పాపయ్య, దేవయ్య, రుద్రయ్య, బొడ్డు లక్ష్మయ్య, భిక్షం, దోటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలి

శాలిగౌరారం, మార్చి 21 ప్రభాతవార్త



విద్యాశాఖకు అనుబంధంగా ఉన్న సమగ్ర శిక్ష యందు పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్దీకరణ చేయాలి. పే స్కేల్ అమలు చేయాలని సిఆర్‌పి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దార వెంకన్న, సీసీవో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుఏ యాట వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష యందు 21 వేల మంది ఉద్యోగులు కాంట్రాక్టు ప్రాతిపదికన గత 15 స ంవత్సరాల నుండి విధులను నిర్వహిస్తున్నారని వెంటనే క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేసిన విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందపాక నాగరాజు, బొమ్మరగోని సైదులు, పోలే మల్లేష్, వేముల నాగయ్య, కొండ చంద్రశేఖర్, ఎండి షఫీయుద్దీన్, తాడోజు హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కుల పంపిణీ

నల్లగొండ టౌన్, మార్చి 21 ప్రభాతవార్త

పార్టీ సభ్యత్వం పొంది మృతి చెందిన నియోజకవర్గ పరిధిలోని కనగల్, నల్లగొండ రూరల్ మండలాలకు చెందిన ఐదుగురి కుటుంబ సభ్యులకు పార్టీ ప్రమాద భీమా పథకం కింద ఒక్కొక్కరికి రూ. 2 లక్షల భీమా చెక్కులను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యులను కంటికి రెప్పలా చూసుకుంటా మన్నారు. పార్టీ కార్యకర్తల స ంక్షేమం కోసం పార్టీ ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించి భీమా చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌యాదవ్, కనగల్ ఎంపిపి కరీంపాషా, జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, గాదె రాంరెడ్డి, మండల పార్టీల అధ్యక్షులు దేప వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య, బడుగుల శంకర్, తవిటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతితో శాలిలింగోటంలో విషాదం

శాలిగౌరారం, మార్చి 21 ప్రభాతవార్త

చివ్వెంల మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో నీటి సంపు కూలిన ప్రమాదంలో శాలిలింగోటంకు చెందిన కొప్పుల యశ్వంత్(10) మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కొప్పుల కిరణ్ – సత్యవతి దంపతులకు యశ్వంత్, కుమార్తె ఉన్నారు. యశ్వంత్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. గ్రామంలో వ్యవసాయ కూలీలుగా జీవనోపాధిని పొందుతున్న వీరు బతుకుదెరువు కోసం రెండు సంవత్సరాల క్రితం నల్లగొండకు వలస వెళ్లారు. ఈ నెల 16న గురువారం పాఠశాలలోని నీటి సంపు గోడ కూలిన ప్రమాదంలో యశ్వంత్‌కు తీవ్ర గాయాలు కావడంతో పరీక్షించిన వైద్యులు ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.

## చికిత్స పొందుతూ మృతి

మర్రిగూడ, మార్చి 21 ప్రభాతవార్త



గత నాలుగు రోజుల క్రితం మండల కేంద్రంలో రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో మండల పరిధిలోని ఎరుగండ్లపల్లి గ్రామానికి చెందిన కొత్త శివ(21) తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. తీవ్రంగా గాయపడిన శివను హైద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం శివ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఇదే ప్రమాదంలో ఎరుగండ్లపల్లి గ్రామానికి చెందిన వల్లెంల ముత్తయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆలేరు మున్సిపల్ వార్షిక బడ్జెట్ 1330.50 కోట్లు

ఆలేరు, మార్చి 21, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో 2023/24 సంవత్సరానికి రూ.1330.50 వార్షిక బడ్జెట్‌ను సభ్యులందరూ ఆమోదించారు. ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన మంగళవారం రోజున జరిగింది. అంచనా బడ్జెట్ 2022/23 సం. సవరణ బడ్జెట్‌ను సమావేశం నందు గాను బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.1330.50 కోట్లు ప్రవేశపెట్టనైనది అని తెలిపారు. అందులో బాగంగా పోరుగుసేవల సిబ్బంది యొక్క వేతనముల కొరకు రూ.196 లక్షలు, పారిశుద్య నిర్వహణ కొరకు రూ. 50.35 లక్షలు, విద్యుత్ బిల్లుల నిమిత్తం రూ.85.50 లక్షలు, 10శాతం గ్రీన్ బడ్జెట్ హరితహారం కొరకు రూ. 54.40 లక్షలు అభివృద్ధి చెందని, బలహీన వర్గాల ప్రాంతాలలో మౌలిక వసతుల కొరకు రూ.18.36 లక్షల కేటాయించడం జరిగింది. తదుపరి మిగిలిన బడ్జెట్ సీసీ రోడ్లు, మురికి కాలువలు, వాటర్ వర్క్స్, పార్కులు వైకుంఠదామాల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు కేటాయింపులు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, కౌన్సిలర్‌లు బేతి రాములు, రాయపురం నర్సింహులు, కందుల శ్రీకాంత్, జూకంటి శ్రీకాంత్, సంగు భూపతి, మోర్పాల సునీత, ఎర్ర దయమని, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ నెమ్మాది బిక్షం

పెన్‌పహాడ్, మార్చి 21, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల ఆరోగ్యం కోసం చేపట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళల సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ సమితి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రులలో నాణ్యత గల పరికరాలతో అన్ని రకాల వ్యాదులకు వైద్యం అందిస్తుందని తెలిపారు. ప్రతి మంగళవారం జరిగే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారి స్రవంతి, ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మ, సర్పంచ్లు శాలిబాయ్, నూనవత్ జోడి, తహశీల్దార్ శేషగిరిరావు, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏపీఓ రవి, ఏఈఓ రవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఏపీఎం అజయ్, సూపర్వైజర్ శ్రీలక్ష్మీ, ఏఎన్ఎం వీరమ్మ, స్టాఫ్ నర్సు సుజాత, బాలుమల్లు రవి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాటి రమేష్‌కు నివాళులు

అర్వపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:



జాజిరెడ్డిగూడెం మండల రిపోర్టర్ చింతల పాటి సుధాకర్ అన్న చింతలపాటి రమేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. సూర్యాపేట మండలం ఎల్కారం గ్రామానికి చెంది న చింతలపాటి రమేస్ భౌతికాయానికి జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి: డీఆర్డీఏ

తుంగతుర్తి, మార్చి 21, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉపాధి హామీ పనులు విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని, అర్హులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఉపాధి హామీ పథకంపై నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ప్రతి గ్రామపంచాయితీలో కూడా ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ లచ్చిరాంనాయక్, హెచ్ఆర్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ బీంసింగ్‌నాయక్, ఎస్టీఎం అజయ్‌కుమార్, ఎస్ఆర్పీ రమేస్, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, సర్పంచుల పోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు గుగులోత్ ఈరోజి, గుజ్జ పూలమ్మ, యాదమ్మ, మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి సమస్యలు దూరం చేసేందుకే కంటి వెలుగు పథకం

తుంగతుర్తి, మార్చి 21, ప్రభాతవార్త:



కంటి వెలుగు పథకం ద్వారా ప్రజల కంటి సమస్యలు దూరం చేసి, అందత్వరహిత తెలంగాణగా మార్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామన్నగూడెం తండా గ్రామపంచాయితీలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ గుగులోతు కాంతమ్మ రాములు నాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధుల బాగస్వామ్యంతో విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంగోత్ నరేష్, మండల వైద్యాదికారి డాక్టర్ నాగు నాయక్, డాక్టర్ ఉదయ ప్రణవి, ఆప్తాలమిక్ ఆపీసర్ నబీ పాషా, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, గ్రామశాఖ అద్యక్షులు దర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన సంకినేని

పెన్‌పహాడ్, మార్చి 21, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన బీజేపీ ఉపసర్పంచ్ కొండ సైదమ్మ సుధాకర్ కుమారుడు కొండ సందీప్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సందీప్ లేని లోటు కుటుంబానికి పార్టీ తీరని లోటని అన్నారు. పరామర్శించిన వారిలో మండల అద్యక్షులు పోకల రాములు, నాయకులు వీరేందర్, గజ్జెల వెంకట్‌రెడ్డి, మన్మద రెడ్డి, రాపర్తి వెంకన్న, గుడేపూరి శ్రీనివాస్ ఉన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవానలి కంటి వెలుగు వైధ్యాదికారి డాక్టర్ మణిరత్న కోరారు. మంగళవారం మండల పరిధిలోని కోడూరు గ్రామంలో కంటి వెలుగు కార్య క్రమంలో భాగంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ చరణ్, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ఆప్తో మెట్రిస్ట్, వేణు, డేటా ఎంట్రీ ఆపరేటర్ కరుణ తదితరులు పాల్గొన్నారు.

## అడవులను సంరక్షించుకోవాలి

నల్లగొండ టౌన్, మార్చి 21 ప్రభాతవార్త



అడవులను సంరక్షించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి అన్నారు. ప్రపంచ అడవి దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ రమణా చారి మాట్లాడుతూ రసాయనిక పదార్ధాలతో తయారు చేసిన కూరగాయలను వాడకుండా సేంద్రీయ ఎరువులతో తయారు చేసిన కూరగాయలు వాడడం వలన పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు. నీటి సంరక్షణ కోసం ఇంకుడు గుంతలను తీసుకోవాలని, నీటిని పొదుపుగా వాడాలని తెలిపారు. నీటి స ంరక్షణపై మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు సురేష్ గుప్తా, మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ

మర్రిగూడ, మార్చి 21 ప్రభాతవార్త



మండల పరిధిలోని అంతంపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం పెద్దగోని జంగయ్య జ్ఞాపకార్ధం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు, జామెట్రీ బాక్సులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ భాద్యులు పెద్దగోని రమేష్‌గౌడ్, సతీష్ గౌడ్‌లు మాట్లాడుతూ గ్రామంలోని పేద విద్యార్థుల ఉన్నత విద్యకు, గ్రామా భివృద్ధికి ఫౌండేషన్ తరపున తగిన సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందిని వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ఉద్యోగ భాధ్యతలు చేపట్టిన హరీష్‌రెడ్డి

మర్రిగూడ, మార్చి 21 ప్రభాతవార్త



మర్రిగూడ ఎస్ఐగా డి. హరీష్‌రెడ్డి సోమవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉద్యోగ భాద్యతలు చేపట్టారు. గతంలో మర్రిగూడ ఎస్ఐగా విధులు నిర్వహించిన సైదాబాబును జిల్లా పోలీస్ కార్యాలయానికి అటాచ్ చేయడంతో ఆయన స్థానంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు హరీష్‌రెడి ్డ భాద్యతలు చేపట్టారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో హరీష్‌రెడ్డి నాంపల్లి ఎస్ఐగా విధులు నిర వ్హహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, ప్రజలు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు.

# ఏప్రిల్ 5న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త: ఏప్రిల్ 5వ తేదీన ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం పోచంపల్లి మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. మంగళవారం రోజున ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో పెద్దన్న భవనంలో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ప్రతి ఘటించాలని అన్నరు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల దానాలను రైతు కార్మిక ప్రజా విధానాలను తక్షణమే నిర్మించు కోవాలని వారు అన్నారు. కార్మిక హక్కులు కార్మిక చట్టాల రక్షణ నాలుగు లేబర్ కోర్స్ పద్దు విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహారణ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు పని దినాలను 200 కుప్పించి కనీస వేతనం 600 నిర్ణయించాలని, ధరల పెరుగుదలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రైతులు పండించే అన్ని ఉత్పత్తులకు కనీసం మద్దతు ధర నిర్ణయించి



కొనుగోలు గ్యారెంటీ చేయాలని, కేసారి కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ చేయడం వారందరికీ పెన్షన్ అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని వారు అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ విస్తీర్ణం చేసి చేయాలని మోడీ ప్రభుత్వ కార్పొరేట్ సంస్థ కనుక్కోల విధానాల వల్ల కార్మికులు రైతులు కార్మికుల ప్రయోజనలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, దేవ రైతంగం పైగా చేసిన సమరశీల పోరాట దాటికి కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ప్రకటిచి సంవత్సరం దాటింది. అయినా దొడ్డి దారిన అవే విధానాలను ఏకపక్షంగా అమలు చేస్తుందని విదేశీ స్వదేశీ బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని, దేశంలో వ్యవసాయ పారిశ్రామిక సేవ రంగాలు న ం క్ష లో బ. ం లో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మోడీ సర్కారుకు పట్టడం లేదని పేదరికం నిరుద్యోగం ద్రవ యోల్బణం తీవ్ర సమస్యలుగా దేశ ప్రజలను పట్టిపిడిస్తున్నాయని, దేశంలో బిజెపి పాలన అధ్వా నంగ తయారయ్యిందని, స్వార్ధ రాజకీయాల ప్రయోజనాల కోసం దేశ ప్రజల్లో మత విద్వేశాలకు రెచ్చగొడుతుందని, భారత రాజ్యాంగ మనుగడకే ప్రశ్నాం కంగా మారిందని, విరంకుశ నియంతృత్వ పాలన కొనసాగుతుందని, ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందని, దేశానికి వెన్నుముక్కగా ఉన్న రైతు పారిశ్రామిక ప్రగతి సంపద సృష్టిలో రేయింబ వాళ్లు చెమట ఉడుస్తున్న కార్య కష్టజీవుల డిమాండ్లను పరిష్కరించాలని, ఏప్రిల్ నెల 5వ తేదీన పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిటియు రైతు సంఘం నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, నెలకంటి జంగయ్య, వసంత, అంజి, నరసింహ, పాండు, రంగారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటిని వృద్ధా చేయకుండా పర్యావరణాన్ని కాపాడాలి

తుర్కపల్లి ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా పర్యావరణాన్ని కాపాడుతూ ఇంటిముందు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని, జల వనరులను మనమే రక్షించుకోవాలని షాలోమ్ ఆఫ్ ఓఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చింతలచెరువు అశోక్ అన్నారు. మార్చి 22 ప్రపంచ నీటి దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాల్ మెమోరియల్ హైస్కూల్ విద్యార్థులకు నీటివినియోగం, దాని ప్రాముఖ్యత జల వనరుల పరిరక్షణ మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 70% నీరు కలుషితం అయిందని, సంవత్సరానికి 2లక్షల మంది పరిశుభ్రమైన నీటి వినియోగం లేక చచనిపోతున్నారని అన్నారు. నీటిని సేవ్ చేయాలి అని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్స్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థు లందరికీ నీటి వినియోగంపై అవగాహన కార్యక్రమం




నిర్వహించినందుకు సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. దినిలో భాగంగా నీటి లభ్యత ఉపయోగ కరపత్రాలను ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జంగిటి శ్రీనివాస్, ప్రధానో పాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష్య పూరిత విధానాలు మానుకోవాలి

మోత్కూరు, ప్రభాతవార్త :



కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష్యపూరిత విధానాలు మానుకోవాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండె వెంకటనర్సు అన్నారు. సీపీయం పార్టీ దత్తప్పగూడెం గ్రామశాఖ సమావేశం మామిడి పద్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా గుండు వెంకటనర్సు పాల్గొని ఆయన ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తూ ఉక్కుపాదం మోపుతుందని ఆయ ఆరోపించారు. ప్రతిపక్షాలను అణచివేయాలనే ఉద్దేశ్యంతో ఈడీ, సీపీఐ, ఐటీ సంస్థకేసులు పెడుతూ ఇబ్బందులకు గుర చేస్తూ బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ కమిటీ సభ్యుడు మామిడి కృష్ణ, ఎల్లయ్య, దతిబెపెల్లి ప్రభాకర్, ఇంతఢ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటున్న కమ్మంపాటి కుమార్

అడ్డగూడూరు ప్రభాతవార్త: ఆసుపత్రులు అందుబాటులో లేని కాలంలో ఎంతో మంది మహిళల ప్రసవాలలో మంత్రసానిగా పనిచేసి పురుడుపోసిన వీర వనిత ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్న వృద్ధురాలికి ఆర్థిక సాయం అందజేసిన కమ్మంపాటి కుమార్, మొన్నటికి మొన్న ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తున్న ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను గమనించి, ప్రతి నెల తన సొంత ఖర్చులతో విద్యా వాలంటీర్‌ను నియమించారు. గ్రామాన్నే తన కుటుంబంగా భావిస్తున్న యువ నాయకుడు కమ్మంపాటి కుమార్ కొన్ని రోజుల క్రితం గ్రామంలో మహిళలను గుర్తిస్తూ మహిళా దినోత్సవం కార్యక్రమంలో సన్మానం చేయడం జరిగింది. గ్రామంలో ఎన్నో సామాజిక సేవలు అందిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. చౌళ్లరామారం గ్రామంలో గతంలో మంత్రసానిగా సేవలందించి ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్న వృద్ధురాలు మందుల నర్సమ్మ(బోరింగ్ నర్సమ్మ) పరిస్థితిని తెలుసుకొని వెంటనే స్పందించిన కమ్మంపాటి కుమార్ రూ.2వేలు నిత్యవసర వస్తువులను పంపించి గ్రామ యువకులైన బాకీ సుధీర్, చిలుక ప్రభాకర్, మందుల రిషి, మందుల నాగరాజు, మందుల గణేష్ చేతుల మీదుగా నర్సమ్మకు అందజేశారు.



# చెట్టును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

## -డ్రైవర్‌కు, ప్రయాణికులకు తీవ్ర గాయాలు

వలిగొండ ప్రభాతవార్త:









యాదగిరిగుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నల్లగొండ నుండి భువనగిరి వస్తుండగా మండలంలోని టెకుల సోమారం మదిరె గ్రామం పడమటి దారి గూడెం భువనగిరి - నల్లగొండ ప్రధాన రహదారిలో బైక్‌ను తప్పించ బోయి చెట్టుకు ఢీ కొంది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు చోటు చేసుకుండి. సమాచారం తెలుసుకున్న సీఐ పెండ్యాల ప్రభాకర్, తహసిల్దార్ గణేష్‌నాయక్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికనఃఆ చెరుకొని క్షతగాత్రులను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వివరాలు బస్సులో సుమారు 50 మంది ప్రయాణికులు ఉండగా 25 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. అతనికి కాలు విరిగి, కడుపుకు తీవ్రంగా గాయాలైయ్యాయి. భువనగిరి మండలం వచ్చర్లబోడు తండాకు చెందిన లింగం టీఎస్‌ఆర్టీసీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. క్షతగ్రాతులను 108, ప్రైవేటు, పోలీసు వాహనాలలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**-క్షతగాత్రులను పరామర్శించిన డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌రెడ్డి**

ప్రమాదం జరిగిన ప్రదేశానికి డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌రెడ్డి చేరుకొని క్షతగ్రాతులను పరామర్శించి మాట్లాడుతూ.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి, ఆర్థికంగా ఆదుకోవాలని, భువనగిరి, నల్లగొండ రోడ్డున 4 లైన్‌ల రోడ్డుగా విస్తరించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్**

సంఘటన విషయం తెలుసుకున్న యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం, డ్రైవర్ లింగం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తార్నాకలోకి ఆర్టీసీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని అన్నారు.

# వడగండ్ల వానకు దెబ్బతిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

## -డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌రెడ్డి

వలిగొండ ప్రభాతవార్త:





ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండన చేశారు. మంగళవారం ఆయన మండలంలోని మొగిళిపాక, ఎం.తుర్కపల్లి గ్రామాలలో వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికి అందే సమయంలో ప్రకృతి విపత్తు కారణంగా వడగండ్ల వాన పడడంతో వడ్లు పూర్తిగా రాలిపోవడంతో పూర్తిగా నష్టపోవడం వలన ప్రభుత్వం క్షేత్రస్థాయి పరిశీలన చేసి, నష్టం అంచనావేసి ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని, లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రత్తా రోకోలతో ప్రభుత్వాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, ఎంపీటీసీలు తుమ్మల సతీస్, సామి రాంరెడ్డి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకుల కృష్ణయ్య, గంగాపురం సతీష్, తుమ్మల యుగెందర్‌రెడ్డి, కాసుల వెంకన్న, గుండాల సాయి, పాశం స్వామి, కొండూరు సాయి, బత్తిని లింగయ్య, సహదేవ్, గరిసె రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ప్రజాప్రతినిధులు ఫోరం మండల అధ్యక్షులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నర్సాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మాజీ మండల ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకటవో వార్డు మెంబర్ రామిడి మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిర్తి గోపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఎమ్మ భాస్కర్, రాముల నాయక్ పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీలో చేరికలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నర్సాపూర్ గ్రామం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి సమక్షంలో మంగళవారం భారీగా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, దీనికి అందరూ కృషి చేయాలని బీర్ల ఐలయ్య కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఏ ఒక్కరికి రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని తెలిపారు. ప్రతి ఒక్కరు సైనికులులాగా పనిచేయాలని అన్నారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఇతర రాజాపేట నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమా

కేతేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ విమర్శలు చేస్తున్నారు. కేతేపల్లి బిఎస్పి మండల ఆధ్వర్యంలో కేతేపల్లి సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్దన్ రెడ్డి, కార్యదర్శి సభ్యులను తొలగించకుండా సిఎం కేసిఆర్ కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేయాలనీ డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు భరోసా ఇచ్చే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితను లిక్కర్ కుంభకోణం నుంచి కాపాడేందుకు రాష్ట్ర మంత్రులు ఢిల్లీ తరలించిన కేసిఆర్ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడంపై ఇంత నిర్లక్ష్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, ఎడ్ల వినోద్ కుమార్, జయాకర్, కిషోర్, సూరారపు శివ, శివ, రేణు, సంతోష్, బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచుమయమైన నేరేడుచర్ల

నేరేడుచర్లటౌన్ మార్చి 21 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలో మంగళవారం ఉదయం మంచుమయమైంది. వేసవికాలం సమీపిస్తున్న సమయంలో తెల్లవారు జామున మంచు కురవడంపట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తెల్లవారుజామున రహదారుల న్నీ మంచుమయం కావడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు. పాదచారులు అసౌకర్యానికి గురయ్యారు.

# ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా కిషన్‌నాయక్

దేవరకొండ,21మార్చి,ప్రభాతవార్త:

దేవరకొండ మండలం గన్యానాయక్ తండా గ్రామానికి చెందిన నానావత్ కిషన్ నాయక్ రెండవసారి అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. నేనావత్ కిషన్ నాయక్ ఒకవైపు సమాజ సేవ చేసూనత పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఎన్ఎస్‌యుఐలో తన ప్రస్తానం ప్రారంభించి మండల, జిల్లా నాయకులుగా పనిచేయడమే కాకుండా యూత్ కాంగ్రెస్ మండల,జిల్లా నాయకులుగా పనిచేశారు.అంతేకాకుండా దేవరకొండ మండలం కర్నాటిపల్లి ఎంపిటిసిగా ప్రస్తుతం కొనసాగు తున్నారు. టిపిసిసి సభ్యులుగా కాంగ్రెస్



బలోపేతానికి తన సేవలందిస్తున్నారు. ఆయన సతీమణి నేనావత్ ప్రవళిక దేవరకొండ మున్సిపాలిటీలో 7వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్నారు. కాగా రెండవసారి ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా కిషన్ నాయక్ మాట్లా డుతూ తన సేవలను గుర్తించి రెండవసారి ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డి నేటర్‌గా నియ మించారని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకోసం కృషి చేస్తానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.తండాలలో,గ్రామాలలో ప్రజలను సమీకరించి పార్టీని మరింత బలోపేతం చేస్తానని, కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతా మన్నారు. తన నియామకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జాతీయ ,రాష్ట్ర నాయకులకు ఈ సందర్భంగా కిషన్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

### పట్టణ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కిషన్ నాయక్

ఉగాది పర్వదినాన్ని ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని నేనావత్ కిషన్ నాయక్ కోరారు. ఈ శోభకృత్ నామసంవత్సరంలో అన్ని రంగాలలోని వారు అభివృద్ధి చెందాలని,కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

## రఘునాధపురం ఆర్యవైశ్యుల సేవలు వెలకట్టలేనిది

రాజాపేట ప్రభాతవార్త:

రఘునాధపురం గ్రామంలోని ఆర్యవైశ్యుల సేవలు వెలకట్టలేనివని, ఆదర్శంగా ఉన్నావని, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా ప్రశంసించారు. మంగళవారం రఘునాధపురం గ్రామంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనం వద్ద నిర్వహించిన అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌కుమార్ గౌడ్, ఇతర గ్రామ పెద్దలు పాల్గొని మాట్లాడుతూ.. రఘునాధపురం ఆర్యవైశ్య సంఘం ఐక్యత సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా ఉన్నాయని కొనియాడారు. సంఘానికి తమ పూర్తి సహకారం



ఉంటుందని వారు తెలిపారు. అన్నదానం నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కొన్ని మండల కేంద్రాలలో సంఘభవనాలు లేకపోగా రఘునాధపురంలో చక్కటి భవన నిర్మాణం సమిష్టి కృషితో దాతల సహకారంతో చేపట్టడం అద్భుత విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం, రఘునాధపురంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, దాతలు పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్యశిబిరం, ఆటల పోటీలు ప్రారంభించిన డిఎస్‌పి

అడవిదేవులపల్లి మార్చి 21 ప్రభాతవార్త

మండలపరిధిలోని చాంప్లాతండా గ్రామపంచాయితీ పరిధిలో దూద్యతండాకు చెందిన ఆంగోతు నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నాగేశ్వరరావు కుమారుడు ఆలంపూర్ సర్కిల్ గద్వాల జిల్లా సిఐ సూర్యనాయక్ ఆధ్వర్యంలో చేపట్టిన కబడ్డీ, వాలీబాల్ పోటీలు, ఉచిత వైద్యశిబిరంను మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ క్రీడల వలన క్రీడాకారుల మధ్య స్నేహసంబంధాలు మెరుగుపడతాయన్నారు. క్రీడలలో గెలుపు,ఓటములను సమానంగా తీసుకొని క్రీడలలో రాణించాలన్నారు. ఉచిత వైద్యశిబిరంలో



ఏమైనా సమస్యలు ఉంటే ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ సిఐ సత్యనారాయణ, మండల ఎంపిపి బాలాజీ నాయక్, జడ్‌పిటిసి కుర్ర సేవ్య, అడవిదేవులపల్లి సర్పంచ్ కొత్త మరెడ్డి, మాజీ ఎంపిపి కూరాకుల మంగమ్మ, కుర్ర పకీరా, బాలునాయక్, ఏడుకొండలు, కుర్రా శ్రీను, ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, కుర్ర అశోక్, గ్రామ ఉ ప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## అకస్మిక పర్యటనలో భాగంగా ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి

కేతేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :



కేతేపల్లి మండలం అకస్మిక పర్యటనలో భాగంగా కాంతమ్మ, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి జిల్లా ప్రజాపరిషత్ నల్లగొండ హాజరైనారు. 15 ఫైనాన్స్ సెంట్రల్ నిధులు జిల్లా పరిషత్, మండల పరిషత్, మరియు గ్రామపంచాయితీ 2023 24 సంవత్సరమునకు యాక్షన్ ప్లాన్ వెంటనే తయారు చేసి జిల్లా పరిషత్‌కు సమర్పించుటకు తగు సూచనలు సలహాలు అందించారు. రమేష్ దీన్‌దయాల్ ఎంపిడివో, భవాని పర్యవేక్షకులు సులోచన సీనియర్ అసిస్టెంట్ సురేందర్ ఏపిఒ నదీమ్ టైపిస్టు, పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

కేతేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త :




కేతేపల్లి మండల కేంద్రంలో సిపిఐయం పార్టీ కార్యాలయంలో జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐయం మండల కార్యదర్శి చింతపల్లి మారయ్య మాట్లాడుతూ ఈ దేశ రాజ్యాంగాన్ని బలహీనపరుస్తూ లౌకికత్వాన్ని దెబ్బతీస్తూ, దేశంలో ప్రజల్లో మతాల పేర కల్లోలాలు సృష్టిస్తున్న బిజెపి నుంచి ఈ దేశాన్ని కాపాడాలని అన్నారు. ఈ దేశ ఆస్తులను ఎన్నో ఏళ్ళుగా కూడబెట్టిన సంపాదని ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ఈ దేశ ఆర్థిక వ్యవస్థను పతనం చేస్తుంది. ఈ బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుయుక్తులను ఎదుర్కొవడానికి ప్రజలు ఏకం కావాలని అన్నారు. ఈనెల 27 తేదిన నకిరేకల్ విచేయుచున్న జన చైతన్య యాత్రకి స్వాగతం పలకడానికి మండలంలోని లౌకికవాదులు, యేధావులు మరియు కేతేపల్లి ప్రజానీకం పాల్గొని యాత్ర జయప్రదం చేయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరబోయిన సాదయ్య, జటంగి పిచ్చయ్య, చెవిగోని నాగయ్య, మారగోని వెంకన్న, వడ్రానపు సైదులు, కందికంట్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్ట పరిహారం చెల్లించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం







**తిరుమలగిరి 21 ప్రభాతవార్త**

వడగండ్ల వాన, ఈదురు గాలులతో రైతుల పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని నెల్లిబండ తండా, కోట్యా తండా, మర్రికుంట తండాలలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో పాల్గొని వారు మాట్లాడారు. వడగండ్ల వాన, ఈదురు గాలులు రైతుల పంటలను మొత్తం తుడిచి పెట్టుకపోయే విధంగా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల పరిశీలనకు వెళ్లిన సందర్భంలో పంటలు చేతికందే దశలో వడగండ్ల వాన నిలువునా ముంచిందని రైతులు బోరున విలపిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించి వరి పంటకు ఎకరాకు 50 వేలు, కూరగాయ పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు, మామిడి తోటలకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడు రోజులలో ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం ప్రకటించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఛతీష్‌ఘడ్ రాష్ట్రంలో వరి పంటకు క్వింటాలుకు 2800 రూపాయలు ఇస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో 2200 రూపాయలు మించడం లేదని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లకు ఇసుక వ్యాపారం తప్ప రైతుల కన్నీళ్లు కనిపించడం లేదని చెప్పారు. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు ఆత్మస్థైర్యం కోల్పోయి విలపిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలకు ఒక రైతు వద్దకు వెళ్లి పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. వడగండ్ల వాన రైతులకు కన్నీరు మిగిల్చాయని చెప్పారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇచ్చినట్లయితే ఐదు లక్షల రూపాయలు, ఇందిరమ్మ ఇళ్లు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. నాగారం గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని వచ్చినట్లు నిరూపిస్తే ఎంపి పదవికి రాజీనామా చేస్తామని వెంకట్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నిరసన కార్యక్రమానికి అధ్యక్షత వై.నరేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రీతం, వడ్డెపల్లి రవి, ఇటికాల చిరంజీవి, గుడిపాటి నర్సయ్య, కందుకూరి అంబేద్కర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి పంటలపై రైతులు దృష్టి సారించాలి

**నాగారం 21 ప్రభాతవార్త**



నీటి వసతి గల రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక లాభాలు గదించాలని పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెని జిల్లా మేనేజర్ జె.హరీష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఈటూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయిల్ ఫామ్ రైతుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు ఒక ఎకరం వరి సాగు చేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్ ఫామ్‌ను ఒకసారి నాటుకుంటే 25 నుండి 30 సంవత్సరాల వరకు దిగుబడిని ఇస్తుందన్నారు. నాటిన నాలుగో సంవత్సరం తర్వాత పంట కోత మొదలై ప్రతి నెల పంట దిగుబడి వస్తుందని ఒక ఎకరంలో సగటున 8 నుంచి 10 టన్నుల దిగుబడి వస్తుందన్నారు. ఎకరానికి 50 నుంచి 57 మొక్కలు నాటు కోవచ్చన్నారు. ప్రభుత్వం నుండి రాయితీ కింద మొక్కలకు మరియు బిందుసేద్య పరికరాలకు కేటగిరిని బట్టి 80 శాతం నుండి 100 శాతం వరకు రాయితీ కలదని తెలిపారు. నాలుగు సంవత్సరాల పాటు మొక్కలు పెంచుకున్నందుకు గాను యజమాన్య చర్యల కింద ఎకరానికి 2100 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఇవ్వబడునని అదేవిధంగా అంతర పంటలు సాగు చేసుకుంటే మరొక 2100 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఇవ్వబడునని అన్నారు. ఆసక్తి కలిగిన రైతులు వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు గాని పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెని వారిని కలిసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరాల సరిత, ఉప సర్పంచ్ రాంపెల్లి సోమయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి రమ్యతేజ, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటను పరిశీలించిన బిజెపి నాయకులు

**తిరుమలగిరి 21 ప్రభాతవార్త**



తిరు మలగిరి మండలంలోని తొండ గ్రామంలో వడగండ్ల వానలకు దెబ్బతిన్న నిమ్మ తోటను, పంటలను, ఫౌల్ట్రీ ఫామ్ షెడ్‌ను బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పథరకమైన ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసి ఉంటే రైతులందరికి ఎంతో ప్రయోజనకరంగా ఉండేది. దానికి బాధ్యత వహించి రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులందరికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల బంగారు రాజు, కడియం సోమన్న, బిజెపి నాయకులు దీనదయాళ్, యాదగిరి, వెంకటేశ్వర్లు, రమేష్, మహేందర్, సత్తయ్య, వెంకన్న, సోమయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శలు, ఆర్థిక సహాయాలు అందజేత

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

అడ్డగూడూరు మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన జెట్టి కనకయ్య నిరుపేద కుటుంబం కావడంతో రూ.4వేలు ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం బొడ్డుగూడెం గ్రామ ఫీల్డ్ ఆసిస్టెంట్ కొమ్ము ఉప్పలయ్య ఇటీవల కాలంలో ట్యాంక్‌పై నుండి పడి తీవ్రగాయాలు కావడంతో రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేసి అదేవిధంగా అజింపేట గ్రామానికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు లింగాల శ్రీను తండ్రి ఇటీవల కాలంలో మృతి చెందారు. పలు గ్రామాల్లో తెలంగాణ ఉద్యమకారుడు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ పలు కుటంబాలకు ఆర్థిక సహాయం అందించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్తులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లెక్సీలు చింపుకున్న కాంగ్రెస్ నాయకులు

**తిరుమలగిరి 21 ప్రభాతవార్త**



తిరుడలగిరి మండలకేంద్రంలో ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నిరసన దీక్ష కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తమ ఫోటోకు ప్రాధాన్యత ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్ అనుచరులు తిరుమలగిరి మండల కేంద్రంలో ఇటికాల చిరంజీవి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపారు. స్థానికంగా మాకు తెలియకుండా మా ఫోటో కాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడమేమిటని రెండు ఫ్లెక్సీలను బ్లెడ్లతో కోశారు. తర్వాత నాయ కులు రావడంతో ఇద్దరు నాయకులు కార్యకర్తలు కలిసిపోయి నష్టపోయిన రైతుల పంటను పరిశీలించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకు చెందిన జిట్ట బాలకృష్ణ, ఇటీవల రైలు కింద పడి మృతిచెందడంతో వారి పార్థివదేహానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిట్టా సోమయ్య, గడ్డం చంద్రయ్య, కందుకూరి భిక్షం, దాసరి నరేష్, జిట్టా మహేందర్, దాసరి కనకయ్య, గడ్డం స్వామి, కందుకూరి యాకులు, రామచంద్రు, కొంగరి మల్లేశం, జిట్టా సాయికుమార్, దాసరి నవీన్‌కుమార్, లక్ష్మయ్య, మల్లేశం, మహేష్, నర్సయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన డొంకేన రాజు గౌడ్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ప్రజాపక్షం జర్నలిస్టు తండ్రి పొలనుపాక రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి డొంకెన రాజు గౌడ్ మంగళవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెండెం రవి, తునికి శ్రీనివాస్ గౌడ్, పల్లె నరేష్ గౌడ్, పుట్ట ఆంజనేయులు, జివిలికాపల్లి మహేష్, గడిపే ఇంద్రయ్య, కొండం నాగరాజు, ఎండి.చాంద్‌పాషా, షేక్ బురాన్, ఆదిమూలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగడప గీతాకార్మిక సంఘం అధ్యక్షుడిగా సూదగాని రాములు ఎన్నిక

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో గీతాకార్మిక సంఘం ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా సూదగోని రాములుగౌడ్, ఉపాధ్యక్షులుగా గాదగాని లక్ష్మీనర్సయ్య, గీతా కార్మిక సంఘం డైరెక్టర్‌లుగా గొన్నగాని యాదగిరి, అంబటి లక్ష్మయ్య, నాతి సత్తయ్య, అంబటి రమేష్, ఎరుగు నర్సయ్య, అంబటి చిన్నసోమయ్య, బైరగాని శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు, ఎన్నికల అధికారి శ్రీనివాస్ తెలిపారు.

# గీత కార్మికులకు సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీ

*అనంతగిరి, మార్చి 21 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో కల్లుగీత కార్మికులకు సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు గీత కార్మికులకు సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచరికపు రాజులు, రాజ్యాలు ఉన్న కాలంలో ప్రభుత్వానికి పన్నులు చెల్లించి అండగా నిలిచింది గీత కార్మికులేనన్నారు. నేటి బిఆర్ఎస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. మెడికల్ బోర్డు విధానం రద్దుకు సంబంధించిన జీవో రద్దు చేయలేదన్నారు. గీత కార్మికులకు ఇచ్చే మోటార్ బైకుల పరిశీలన లేదని, బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయని విమర్శించారు. నీరా ప్రాజెక్టును గీత కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో సొసైటీల పరిధిలో ఐదెకరాల భూమిని కేటాయించి తాటి, ఈత, ఖర్జూర, వంగడాల వనాలను పెంచి మండువా సంస్కృతిని పెంపొందించాలన్నారు. సర్కారు తాటి, ఈత ఉద్యానవనాలు ఏర్పాటు చేయాలని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యంత్ర పరికరాలను వెంటనే అందజేయాలన్నారు. అర్హులైన వారందరికీ సభ్యత్వ గుర్తింపు కార్డులు కొత్త జిల్లాల పేరుతో ఇవ్వాలని, వృత్తిలో ప్రమాదానికి గురై మరణించిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, మండల కార్యదర్శి మట్టపల్లి సిద్దయ్య, జెర్రిపోతుల నాగేశ్వరరావు, కాసాని రాముడు, కాసాని వెంకటేష్, రాంప్రసాద్, ఉయ్యాల వీరయ్య, జెర్రిపోతుల శ్రీను, కాసాని గోపి, అలవాల వీరయ్య, ఎలుగూరి భాస్కర్, వెలుగూరి వీరయ్య, కాసాని బుచ్చయ్య, కాసాని వెంకన్న, కాసాని నాగయ్య, వట్టికూటి వెంకన్న, కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్య కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర నోడల్ అధికారి

*అనంతగిరి, మార్చి 21 ప్రభాతవార్త*



మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని రాష్ట్ర నోడల్ అధికారి శ్రీహరి పరిశీలించారు. మహిళలకు అందుతున్న ప్రత్యేక సేవల గురించి తెలుసుకున్నారు. ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మహిళలకు వారి ఆరోగ్యం పట్ల విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం లక్ష్యంగా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడానికి ప్రయత్నం చేసినట్లు తెలిపారు. మహిళలకు కావాల్సిన అదనపు వసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. వైద్యాధికారి, సిబ్బందితో మాట్లాడి అందుతున్న పరీక్షల గురించి తెలుసుకున్నారు. 57 రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డాక్టర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ రక్తహీనత, క్యాన్సర్, మధుమేహం, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, సంతాన సమస్యలు లాంటి వాటికి ప్రత్యేక పరీక్షలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ కళావతి, సూపర్‌వైజర్ విజయ్, మహేష్, శైలజ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతలో సెర్ప్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం

*కోదాడ రూరల్, మార్చి 21 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం పాటుపడగా అందులో సెర్ప్ ఉద్యోగులు చేసిన కృషి ఎంతో ఉందని, వారికి పే స్కేల్ ఇవ్వడం కోసం జీవో 11 విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం క్యాంపు కార్యాలయంలో సీఎం కెసిఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సెర్ప్ ఉద్యోగులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగులు ఎదురుచూస్తున్న పే స్కేల్ పెంచే ప్రయత్నం ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. మనసున్న మహరాజు కెసిఆర్ మాత్రమే ఆ సాహసం చేశారని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా 3794 మంది సెర్ప్ ఉద్యోగులకు భద్రత కల్పిస్తూ పే స్కేల్ సీఎం కెసిఆర్ ఇవ్వడంలో మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు తోడ్పాటు అందించారని వెల్లడించారు. త్వరలో ఐకెపి వివోఏలకు సముచిత న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు సిఎం కెసిఆర్ కూడా సుముఖంగా ఉన్నారని, సరైన సమయంలో సీఎం కెసిఆర్ సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సెర్ప్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగుల సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రెజరీల ముందు నిరసన ప్రదర్శనలు

*అనంతగిరి, మార్చి 21 ప్రభాతవార్త*

నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐ, సరెండర్, మెడికల్ బిల్లులు, ఎయిడెడ్ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని యుఎస్‌పిసి ఆధ్వర్యంలో జిల్లా ట్రెజరీల ముందు చేపట్టే నిరసన ప్రదర్శనలను ఉపాధ్యాయులంతా పాల్గొని జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పొనుగోటి కోటయ్య ఉపాధ్యాయులను కోరారు. ఈ నెల 24న కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. రెండు, మూడు రోజుల్లో పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయని యెడల 24న నిరసన ప్రదర్శనలు, 28న హైద్రాబాద్‌ఖలో మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం శూన్యమే. కొద్ది రోజుల్లో ఆర్థిక ముగియ వస్తున్నప్పటికీ ఆర్థికశాఖ బిల్లులు విడుదల చేయకపోవడం చాలా విచారకరమన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి


*కోదాడ రూరల్, మార్చి 21 ప్రభాతవార్త*



యాసంగిలో రైతులు పండించిన పంట కోతలకు వస్తున్నందున ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీదేవికి మండల రైతుల పక్షాన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో రైతులు అధిక విస్తీర్ణంలో దొడ్డు రకాలను సాగు చేశారని బయట ప్రైవేట్ వ్యక్తులు దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయుటకు ఆసక్తి చూపన్నారు. ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం మూడు నెలలు కావస్తున్నా నేటి వరకు పది ఎకరాలు దాటిన రైతులకు రైతుబంధు నిధులు జమ చేయలేదన్నారు. ఇప్పటికైనా రైతులను అయోమయానికి గురి చేయకుండా రైతుబంధు నిధుల పట్ల స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగయ్య, నరసింహారావు, రాంబాబు, పుల్లయ్య, సైదయ్య, మాతంగి ప్రసాద్, నాగేశ్వరరావు, అప్పారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర ఉగాది పురస్కారం అందుకున్న కిట్స్ విద్యార్థినికి అభినందన

*కోదాడ టౌన్, మార్చి 21 ప్రభాతవార్త*



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఈసీఈ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న కీసరి పావనికి అక్షర ఉగాది పురస్కారం అందుకున్నట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. శుభకృత్ నామ సంవత్సర అక్షర ఉగాది వేడుకలలో భాగంగా సూర్యాపేటలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఉత్తమ నృత్య కళాకారిణి విభాగంలో పావనికి అక్షర ఉగాది పురస్కారంలో భాగంగా మెమొంటో, ప్రశంసా పత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారం అందుకున్న విద్యార్థినిని కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, కళాశాల అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, ఎవో కృష్ణారావు, అధ్యాపకులు అభినందించారు.

# తెల్లబెల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*నడిగూడెం, మార్చి 21 ప్రభాతవార్త*



మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారికి ఈ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నందున వినియోగించుకోవాలన్నారు. కంటి శస్త్ర చికిత్సలు చేయించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, డాక్టర్ అనిత, ఎంపీవో లింగారెడ్డి, పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు కొల్లు వీరయ్య, బడేటి ఏసు, నలమాద నారాయణరావు, భుజంగరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జన చైతన్య యాత్ర పోస్టర్లు విడుదల

**నడిగూడెం, మార్చి 21 (ప్రభాతవార్త)**

ప్రజాస్వామ్య పరిరక్షణకై సిపిఎం చేపట్టిన జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని సిరిపురం, కాగితరామచంద్రాపురం, నారాయణపురం, వల్లాపురం గ్రామాల్లో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ జనచైతన్య యాత్ర ఈ నెల 25న కోదాడకు రానున్నందున నిర్వహించే బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను కూల్చివేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ప్రచారం చేస్తూ జనచైతన్య యాత్రలను విజయవంతం చేయాలని కోరుతున్నారు. ఈ



కార్యక్రమంలో వ్యకాస మండల కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, మండల కమిటీ సభ్యులు అనీఫ్, రాములు, శ్రీను, వెంకటేశ్వర్లు, నాగమణి, భద్రమ్మ, ఖాసింసాహెబ్, జానీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్‌లో జాతీయ స్థాయి సింపోజియం నిర్వహణ

**అనంతగిరి, మార్చి 21 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఐఇటిఇ సాంకేతిక సింపోజియం ఒక్క రోజు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఐఇటిఇ హైదరాబాద్ విభాగ చైర్మన్ మాలి నమశ్శివాయ మాట్లాడుతూ గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ జిఎన్ఎస్ఎస్ అను అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీని ద్వారా దేశంలో వ్యక్తుల కదలికలు, నివాసాలు, వాహనాలు తదితరాలను జిపిఆర్ఎస్ పద్ధతిలో తెలుసుకోగలమన్నారు. వాతావరణ మార్పులు, రేడియో, టివి, ఫోన్‌లను శాటిలైట్ ద్వారా వినియోగించుకోవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి శివప్రసాద్ మాట్లాడుతూ నూతన సాంకేతిక అన్వేషణలను సృజనాత్మకంగా ఆలోచించి మానవ మనుగడకు ఉపయోగపడే విధంగా ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. ఈ సదస్సును ఎండి ఫరీద్ అహ్మద్ పర్యవేక్షించారు. ఈ



కార్యక్రమంలో నాగపవన్, విభాగాధిపతి శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్స్ విభాగం విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జన చైతన్యయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**చండూరు,21మార్చి,(ప్రభాతవార్త):**

బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 17నుండి 29వరకు రాష్ట్రవ్యాప్తంగా జన చైతన్యయాత్ర నిర్వహించనున్నట్లు సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో జన చైతన్యయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా మతసామరస్యం ,ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం జన చైతన్యయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, సిపిఎం మండల



సహాయ కార్యదరనఇశ జెర్రిపోతుల ధనుంజయగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బొమ్మరగోని కిరణ్, ఎం. మారుతి, గండూరి శివ, పులకరం శివ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనందిస్తున్న కస్తూరి ఫౌండేషన్

**చండూరు,21మార్చి,(ప్రభాతవార్త):**

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు కస్తూరి ఫౌండేషన్‌వారు గ్యాస్ స్టవ్, సిలిండర్ అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసే మధ్యాహ్న భోజనం కోసం కట్టెల పొయ్యివాడటంతో తరగతులకు పొగ వ్యాపించి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాఠశాల సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ మంగళవారం ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ ద్వారా పాఠశాలకు గ్యాస్ స్టవ్,సిలిండర్ అందజేశారు.అడిగిన వెంటనే స్పందించిన కస్తూరి శ్రీచరణ్‌కు ఈ సందర్భంగా విద్యార్థులు ,పాఠశాల సిబ్బందిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత,ఎస్ఎంసి చైర్మన్



శ్రీకాంత్,నాగరాజు, కారింగు సాయికుమార్, పేసర్ల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంతవాతవరణంలో జరుపుకోవాలి

**త్రిపురారం, మార్చి 21 (ప్రభాతవార్త)**

మత సామరస్యాన్ని పాటిస్తూ వివిధ వర్గాల ప్రజలు పండుగలను ప్రశాంతవాతవరణంలో జరుపుకోవాలని హాలియా సిఐ గాంధీనాయక్ అన్నారు.మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ముస్లింలు, ముస్లిం తమపెద్దలు, ఇతరులతో జరిపిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగలను అయా



మతసంప్రదాయాలకుగుణంగా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గుండు శోభన్‌బాబు, ఎఎస్ఐ రామయ్య, సిబ్బంది బొంగరాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 50 కెజిల బియ్యం అందజేత

**నడిగూడెం, మార్చి 21 (ప్రభాతవార్త)**

నడిగూడెం గ్రామపంచాయితీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తూ మృతి చెందిన ఎల్. లింగయ్య కుటుంబానికి మంగళవారం 50 కెజిల బియ్యం, నూనె డబ్బాను సేవా సమితి సభ్యులు అందజేశారు. గత మూడు దశాబ్దాలుగా మల్టీపర్పస్ వర్కర్‌గా గ్రామంలో సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతగానో కృషి చేశారని సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా నడిగూడెంకు చెందిన ఉపాధ్యాయుడు మన్నెం నిరంజన్‌రెడ్డి రూ. 2 వేలు మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపూరి సుధీర్, వీరాచారి, నాగరాజు, యల్లయ్య, రియాజ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలి

**మునగాల, మార్చి 21 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలో నివసిస్తున్న నిరుపేదలైన దక్కలి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం విపక్షకు గురవుతున్న దక్కలి కుటుంబాలతో కలిసి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఏవో శ్రీదేవికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిలువ నీడ లేని దక్కలి కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని, లేనిచో ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. అదే విధంగా రేషన్ కార్డులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర సహాయక కార్యదర్శి ఎ ర అఖిల్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, భూక్యా రాంజీ, యేసోబు, సావిత్రి, మంగమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**దేవరకొండ,21మార్చి,(ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రజలకు దేవరకొండ శాసన సభ్యులు ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది రైతులకు, ప్రజలకు శుభాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. అన్ని రంగాలలో వారు అభివృద్ధి చెంది సమృద్ధిగా అైశ్వర్యం , ఆరోగ్యంతో కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.ఈ శోభకృత్ నామ సంవత్సరం అందరికి శుభాలను చేకూర్చాలని,ఇంటిల్లిపాది పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా రూపుదిద్దుకుంటుందని, దినదినాభివృద్ధి సాధిస్తూ దేశంలో అగ్రగామిగా వెలుగొందుతున్న తెలంగాణ రాష్ట్రం ఈ శోభకృత్ నామ సంవత్సరంలో మరింత ప్రగతి సాధించాలని, అన్నివర్గాల ప్రజలు సుఖ: సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.



## వందశాతం పన్నులు వసూలు చేయాలి

**చండూరు,21మార్చి,(ప్రభాతవార్త):**

2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటిపన్నులు వందశాతం పన్నులు వసూలు చేయాలని మున్సిపల్ కమీషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబందించి వార్డుల వారిగా స్పెషల్ టీంలను ఏర్పాటుచేసి వసూలు చేయడం జరుగుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 8రోజులు మాత్రమే గడువు ఉందని అన్నారు. ఇప్పటివరకు 59శాతం మాత్రమే వసూలు చేయడం జరిగిందని, ఇంకా 41శాతం వసూలు చేయాల్సి ఉందన్నారు. పన్ను వసూలు చేయుటు వార్డువారిగా ఆస్థిపన్ను జప్తుల టీమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలని,లేనిఎడల ఆస్తులు జప్తుచేయడం జరుగుందని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## మట్టపల్లి సైదులుకు మాతృవియోగం: పలువురు సంతాపం

**మిర్యాలగూడ రూరల్, మార్చి 21 (ప్రభాతవార్త)**

మిర్యాలగూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, అలగడప గ్రామానికి చెందిన మట్టపల్లి సైదులుయాదవ్ తల్లి మట్టపల్లి స్వర్ణమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. ఆమె మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృతదేహాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, డిసిఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గంపూడి నారాయణరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నూకల హన్మంతరెడ్డి, పూసపాటి రాజయ్య, యాదవ సంఘం నాయకులు, న్యాయవాది బట్టు వెంకట్‌యాదవ్, సర్పంచులు బోగోయిన రాజయాదవ్ తదితరులు పరామర్శించి ఆమె కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు.



# టీఎస్పీఎస్సీ లికేజిపై సమగ్ర విచారణ చేయాలి: రంగారెడ్డి




*మిర్యాలగూడ క్రైం, మార్చి 21 ప్రభాతవార్త*

టీఎస్పీఎస్సీపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడుతూ ఎంతో మంది నిరుద్యోగులు ఏళ్లతరబడి చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నిరుద్యోగులకు పేపర్ లికేజి నిరాశ మిగిల్చిందని, లికేజి వ్యవహారంపై బాధ్యులు ఎవరైనా వదిలిపెట్ట కూడదన్నారు. ఇటీవల అకాల వర్షాలు కురిసాయని, దీని వలన అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. వ్యవసాయ రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టంపై వివరాలు సేకరించాలని కోరారు. తక్షణమే పంట నష్ట సర్వే చేసి నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పాండు, శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్, రామచంద్రు, పాపిరెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి



*మిర్యాలగూడ రూరల్, 21 ప్రభాతవార్త*

విద్యుత్ ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే వేతన సవరణ స్కేల్‌ను ప్రకటించాలని పిఆర్‌సి జెఎసి నాయకులు మారం శ్రీనివాస్, సోమాచారి, అంజనేయులు, కిషన్‌లాల్, రవీందర్‌రెడ్డి, సీతారామారావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులకు తక్షణమే మేనేజ్‌మెంట్ పిఆర్‌సిని ప్రకటించడంతో పాటు ఈపిఎఫ్ నుండి జిపిఎఫ్‌తో పాటు అర్టిజెన్ వారికి ఇతర ఉద్యోగుల మాదిరిగానే జీతాలు అందజేయడంతో పాటు సింగిల్‌మాస్టర్ స్కేల్ అమలు చేయాలన్నారు. విద్యుత్ సంస్థల్లో ఇంకా మీటర్‌రీడర్స్, పిపిఎలు, ఎస్‌పిఎం, అన్‌మ్యాన్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలన్నారు. తమ సమస్యల పరిష్కరం కొరకు ఈనెల 24న విద్యుత్ సౌదాలో నిర్వహించే కార్యక్రమ విజయవంతం చేయాలని అనంతరం ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెఎసి డివిజన్ నాయకులు ఎడిఇ రవీందర్‌రెడ్డి, ఎఇలు శ్రీనివాస్, బాలు, శ్రీకాంత్‌రెడ్డి, ఎం.నికిత, ఉదయ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, సబ్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, ఉదయాచారీ, నర్సింహ్మాచారి, మనోహర్, గోపికృష్ణలతో పాటు ఉద్యోగులు రాజేష్‌రావు, బచ్చు రాంచందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



*త్రిపురారం, మార్చి 21 ప్రభాతవార్త*

అందత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. మండలంలోని బడాయిగడ్డలో మంగళవారం కంటివెలుగు 2విడత కార్యక్రమాన్ని జడ్‌పిటిసి ధనావత్ భారతి, సర్పంచ్ ధనావల్ బాలితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ 18ఏళ్ల పైబడిన వారందరు కంటి సమస్యలపై ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకొని అవసరమైన వారు మందులు, అద్దాలు ఉచితంగా పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ముబాసిరోద్దీన్, సిహెచ్ తావునాయక్, నాగరాజు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, బాలునాయక్, నాగానాయక్, పంచాయతీకార్యదర్శి మాతంగి స్వరూప, వైద్య అరోగ్య సిబ్బంది జ్యోతి, వీణా, మేఘన, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు రమణ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వినియోగం పెరగాలి

*త్రిపురారం, మార్చి 21 ప్రభాతవార్త*



ప్రస్తుత మానవాళి జీవనశైలి, తీసుకుంటున్న అహారం సగటు అయుష్షును రోగాల బారినపడేలా చేయడంతో తమ అరోగ్యం దెబ్బతినకుండా చూసేందుకు చిరుధాన్యాల వినియోగం పెంచాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. ఐసిడిఎస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ్‌పక్షోత్సవంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలతో చేసిన వంటలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రసాయనిక ఎరువులతో ఉత్పత్తి అయ్యే అహార పదార్థాలలో సమతుల అహారం లేక మానవులు రోగాల బారిన పడుతున్నారని, వాటిని అధిగమించేందుకు సేంద్రియ సాగు ఉత్పత్తుల వినియోగంతో పాటు పోషక విలువలు అధికంగా గల చిరుధాన్యాలతో చేసిన పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఫరీదాబేగం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు మంగమ్మ, శైలజ, ఎల్లేశ్వరి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం

*చౌటుప్పల్, మార్చి 21 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉగాది కవి సమ్మేళనం, ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన జి.దామోదర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం కవి సమ్మేళనం నిర్వహించి ఉగాది పచ్చడి వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో విశ్రంత ఉద్యోగుల సంఘం నాయకులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, బీష్మారెడ్డి, జి.వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఆంజనేయులు, అమృతారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు కర్నాటి శంకరయ్య, కానుగుల వెంటకయ్య,బీమిడి మోహన్‌రెడ్డి, పాండురంగాచారి, రాజయ్య, రజాక్, ఆగయ్య, బుచ్చయ్య తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దంత చికిత్స

*తిప్పర్తి, మార్చి 21, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దంతాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని నార్కట్‌పల్లి కామినేని దంత వైద్యశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం తిప్పర్తి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు కామినేని ఆసుపత్రిలో ప్రత్యేక పరీక్షలు నిర్వహించి చికిత్స చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్న తనం నుండే దంతాలను రోజూ రెండు సార్లు శుభ్రపరచుకోవాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో 40 మంది విద్యార్థులను వైద్యులు పరీక్షించి సలహాలను అందజేశారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు చిటుప్రోలు సదానందం, కామినేని సిబ్బంది చంద్రశేఖర్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో శాంతి సంఘం సమావేశం

*తిప్పర్తి, మార్చి 21, ప్రభాతవార్త :*



తిప్పర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి సంఘం సమావేశం మండలంలో ఉన్న వివిధ మత పెద్దలతో ఎస్సై వాస ప్రవీణ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని అన్నారు. సోషల్ మీడియాలో ఒకరిని ఇబ్బంది పెట్టే విధంగా పోస్టులు వాట్సప్‌లో గ్రూపులలో పెట్టకూడదని సూచించారు. మండలంలో ఏ గ్రామంలో అయినా ఏమైనా ఇబ్బందులు ఉంటే మాకు తెలియజేయాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత మన అందరిపై ఉన్నదని దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ గుండా సత్యనారాయణ, షేక్ లతి, కరీం, మహ్మద్ బాబర్, వినయ్, రఫీ, రవికుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినియల్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

*నకిరేకల్, మార్చి 21, ప్రభాతవార్త :*



లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటినియల్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఉదయం 12.30 ని.లకు కాశీ నుండి మన నకిరేకల్‌కు వచ్చిన (10) మంది దిగంబర స్వాములకు మన క్లబ్ అధ్యక్షులు మారిడి చంద్రశేఖర్ శెట్టి, ప్రేమ దంపతులు వారి యొక్క హోటల్ శ్రీ ప్రసాద్ ఉడిపి హోటల్ అందున అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మారిడి చంద్రశేఖర్ శెట్టి, ప్రధాన కార్యదర్శి వంటెపాక సోమేష్, ట్రెజరర్ కందాల వెంకట్‌రెడ్డి, యన్నం శ్రీనివాస్ హాజరై కార్యక్రమమును విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలుపుచున్నాను.

# నాటికల ద్వారా ప్రజలను చైతన్యపర్చాలి: ఎమ్మెల్సీ

**మిర్యాలగూడ క్రైం,మార్చి 21 (ప్రభాతవార్త)**

ప్రజలో ్ల చైతన్యం తెచే ్చందుకు ప్రత్యక్షంగా ప్రదర్శించే సాంఘీక, పౌరాణిక నాటికలు దోహదపడాలని ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్ ్టణంలో ఈనెల 10 నుండి 21 వరకు మిర్యాలగూడ సాంస్కృతి కళాకేంద్రం ఆధ ్వర్యంలో నిర ్వహించిన పద్య, సాంఘీక, నాటిక పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ పోటీలో ్ల ఉమ్మడి తెలుగు రాష్ట్రా ్లలతో పాటు 19 కళాబృందాలు తమ నాటికల ద్వారా ప్రతిభను ప్రదర్శించారు. ముగింపు సమావేశంలో ముఖ ్యఅతిథిగా పాలో ్గన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాటా ్లడుతూ నాటికలు సజీవంగా ఉండాలని, జాతీయస్థా ్యిలో ఇలాంటి పోటీలు నిర ్వహించడం అభినందనీయమని, కళాకారులకు అన్ని వేళల తమ సహకారం ఉంటుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాటా ్లడుతూ ప్రస ్తుత సినిమా ప్రపంచంలో ఉన్న ప్రజానీకాన్ని పౌరాణిక, పద్య రంగస ్థల నాటికల వైపు మళ్ ్లించిన నిర ్వాహకులను అభినందించారు. పద్యనాటిక పోటీలో ్ల కర్నూల్-టిజివి కళాక్షేత్రం నిర ్వహించిన శ్రీకృష ్ణకమలపాలిక నాటికం ఉత ్తమ ప్రదర్శనగా నిలిచిందన్నారు. కాకినాడకు చెందిన శ్రీసీతారామాంజనేయ నాట్యమండలి నిర ్వహించిన నర ్తనశాల నాటకానికి ఉత ్తమ ద్వితీయ ప్రదర్శనగా నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన శ్రీమురళీకృష ్ణ నాట్యమండలి చేసిన వసంతరాజీయం ఉత ్తమ తృతీయ ప్రదర్శనగా నిలిచిందన్నారు. వరంగల్ స్ట్ ్టార్ బ్రదర్స్ సాంస్కృతిక కళాపరిషత్ ఆధ ్వర్యంలో నిర ్వహించిన



విజయం-విరుద ్ధము జ్యూరి ప్రదర్శనకు ఎంపికైందన్నారు. ఉత ్తమ ప్రతిభకనబరి ్చన కళాబృందాలకు రూ.40,30,20వేల చొప్పున నగదు పురస్కారాలతో పాటు మెమోంటోలను అందజేసినట్లు ్ల కళాకేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు బోయనపల్లి భుజంగరావు, పులి కృష ్ణమూర్తిలు తెలిపారు. అంతరించిపోతున ్న కళారంగాన్ని ఇలాంటి నాటికల ద్ ్వారా వెలుగులోకి తీసుకొచి ్చ కళాకారులను ప్రోత్ ్సహిస ్తున్న నిరా ్వహకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ్గనైజింగ్ కార్యదర్శి రామవతారం, కోశాధికారి లక్ష్మినారాయణశర్మ, మామిడాల ఉపేందర్, టి.శ్రీనివాస్, శ్రీనివాస్‌శర్మ, చిల్లంచర్ల చంద్రశేఖర్, బాపనయ్య, బాబురావు, రఘవయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పిడిగం నాగయ్య

**గుర్రంపోడ్, మార్చి 21, (ప్రభాతవార్త)**

: తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి మండలం నుండి పిడిగం నాగయ్య ముదిరాజ్ నియామకం కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్, సాగర్ నియోజకవర్గం తెలంగాణ ముదిరాజ్ అధ్యక్షులు నాశనబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్, ఉపాధ్యక్షుడు మేకల వెంకన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ముదిరాజ్, మరియు గుర్రంపోడ్ మండలం యువత తరుపున కొట్ల నరేష్ ముదిరాజ్ పాల్గొన్నాయి ప్రత్యేక అభినందనలు తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ అభ్యున్నతికి కృషికి తమకు ఎల్లవేళలా చేయూతనిస్తామని తెలియపరిచారు.

# గౌతమి పాఠశాలలో ఉగాది వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 21 (ప్రభాతవార్త)**



చౌటుప్పల్ మున్సి పాలిటీలోని గౌతమి స్కూల్‌లో మంగళవారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడి చేసి మామిడి తోరణాలు, వేప రిబ్బలతో ప్రత్యేకంగా అలంకరించి వేడుకలను నిర్వహించారు. పూజారి వేషధారణలో విద్యార్థులు పంచాగ శ్రవణం గావించి విద్యార్థులకు ఉగాది పచ్చడిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిందం గణేశ్వర్, కరస్పాండెంట్ చిందం శ్రీలేఖ, ఉపాధ్యాయులు జిలానీ, అక్షిత, సతీస్, మనోహర్, మాలతి, మమత, సరోజ, వసంత, షాలిని, నవిత, సంతోష, రంగయ్య, రవి, వైష్ణవి, శ్రీలత తదితరులున్నారు.

# బిజెపి అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలి

**రామన్నపేట, మార్చి21 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై బి.జె.పి చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి టీఆరెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జె.పి గార్డెన్‌లో నిర్వహించిన మండల టీఆరెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. దేశభవిష్యత్తు మార్చడం కోసమే సీ.యం కే.సీ.ఆర్ బీ.ఆరెస్ పెట్టారని, ఆయన నాయకత్వాన్ని బలోపేతానికి ప్రతీ కార్యకర్త కష్టించి పనిచేయాలన్నారు. భారతదేశంలో ఉచిత విద్యుత్ ఇస్తున్న రాష్ట్ర మనరాష్ట్రమేనని, గుజరాత్‌లో రైతుభీమా, రైతుబంధు ఎందుకు పెట్టలేకపోయారని, 40లక్షల మంది అర్ధాకలితో అలమటిస్తున్నా మోడీ కొంచెంకూడా పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, ఆయన దుర్మార్గమైన పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని తెలిపారు. మోడీని ఎదిర్కొనే దమ్మూ ధైర్యం ఒక్క కే.సీఆర్కె ఉందని స్పష్టం చేశారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ పేదవర్గా అభ్యున్నతికి కే.సి.ఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని, వ్యవసాయానికి పెద్దపీట వేసిన ఘనత ఆయనకే దక్కుతుందని, పార్టీ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఆత్మీయసమ్మేళనం చేపట్టినట్లు వివరించారు. సమావేశానికి ముందుగా మండల శివారులోని రైస్‌మిల్లు నుండి జెపి గార్డెన్ వరకు పెద్ద ఎత్తున కార్యకర్తలతో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాదయాత్రతో చేరుకున్నారు. బి.ఆరెస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి అధ్యక్షత వహించిన ఈ




కార్యక్రమంలో నల్లగొండ, భువనగిరి జిల్లా పరిషత్తు ఛైర్మన్లు బండ నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి డైరెక్టర్ నర్సింహారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతిబలరాం, పలు గ్రామాల సర్పంచులు, ఎం.పి.టీ.సిలు నాయకులు పాల్గొన్నారు.

# వడగళ్లతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**చౌటుప్పల్, మార్చి 21 (ప్రభాతవార్త)**

ఇటీవల కురిసిన వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న వరి, కూరగాయలు, పండ్ల తోటల రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ లింగోజిగూడెం రైతులు ఆర్డీఓకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. మండల పరిధిలో లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, జిల్లెడుచెల్క



తదితర గ్రామాల్లో వడగళ్ల వర్షంతో అపార నష్టం జరిగిందని, ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బి.మహేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, జంగయ్య, స్వప్న, కృష్ణ, లింగస్వామి తదితరులున్నారు.

# నారాయణపురం పిహెచ్‌సిని సందర్శించిన జాతీయ వైద్య బృందం

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 21 (ప్రభాతవార్త)**

సంస్థాన్‌నారాయణపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల వైద్య బృందం సందర్శించింది. ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు, మంజూరు చేసిన నిధులు, మందులు, ప్రజలకు అందుతున్న తీరును వారు పరిశీలించారు. ప్రజలకు అత్యవసర సేవలు అందిస్తున్న ఆస్పత్రులను గుర్తించి ఉత్తమ పిహెచ్‌సిలుగా గుర్తించి ప్రోత్సాహకంగా జాతీయ నిధులు కేటాయించేందుకు ఈ బృందం పర్యటించింది. జిల్లాలో 22 పిహెచ్‌సిలు ఉండగా ఇప్పటికే 8





పిహెచ్‌సిలు ఎంపికైనట్లు బృందం ప్రతినిధులు హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన మాజీ వైద్యాధికారి అజయ్‌కుమార్‌గుప్తా, కేరళకు చెందిన విద్యాధికారిణి విద్యా పిఎన్‌లు తెలిపారు. ఆస్పత్రుల ఆవరణల శుభ్రత, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రజలకు కలిపిస్తున్న వైద్య సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సి ఆవరణలో ఆశా వర్కర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ బృందం మొదట జిల్లా డిప్యూటీ డిఎంహెచ్‌ఓ యశోద, ప్రోగ్రాం జిల్లా అధికారి సుమన్ కల్యాణ్, జిల్లా ఫార్మసీ ఇంచార్జి కె.శ్రీనివాస్, జిల్లా కో-ఆర్డినేటర్ రిజ్వాన్, డివిజనల్ వైద్యాధికారి వసంత కుమారి, స్థానిక ఆస్పత్రి వైద్యులు శ్రీవాణి, జ్యోతి, జ్యోత్స్న తదితరులున్నారు.

# ప్రపంచాన్ని జయించాలంటే చదువే మార్గం : సందెల రాజేష్

**బీబీనగర్, మార్చి 21 (ప్రభాతవార్త)**



జ్ఞప్రపంచాన్ని జయించాలంటే చదువే మార్గమని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సందెల రాజేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇటీవల పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించగా, మంగళవారం ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. అనంతరం మొదటి బహుమతిగా గెలుపొందిన లిటిల్ బర్డ్స్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.ఎ.జీషన్‌కు, రెండో బహుమతి కింద గెలుపొందిన కిడ్స్ కింగ్డమ్ పాఠశాల విద్యార్థి సిహెచ్.అరక్ష, మూడో బహుమతిగా మాంటిస్సోరి పాఠశాలకు చెందిన కడెం సాత్వికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బందారు నవీన్, లోకదాసు పవన్, శివ, ప్రవీణ్ తదితరులున్నారు.

# దేశ శాంతికై సైకిల్ యాత్ర

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 21 ప్రభాతవార్త

దేశం శాంతియుతంగా ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా సింధూరు పట్టణానికి చెందిన విజయ గోపాలకృష్ణ సైకిల్ యాత్ర చేస్తున్నారు. మార్చి 11, 2022లో ప్రారంభమైనఈ సైకిల్‌యాత్ర ఇప్పటి వరకు 11 రాష్ట్రాలలో తిరిగి మంగళవారం హుజూర్‌నగర్ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా షిర్డీ సాయిబాబా దేవాలయం అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ ఒరుగంటినాగేశ్వరరావులు సైకిల్ యాత్రికుడు విజయగోపాలకృష్ణను సాయిబాబా దేవాలయంలో బాబా దర్శనం చేయించి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఇప్పటి వరకు కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో యాత్ర చేశానని, వెళ్లిన ప్రతిచోట ప్రజలు మంచిగా ఆదరిస్తున్నారని విజయగోపాలకృష్ణ తెలిపారు. హుజూర్‌నగర్ నుండి కోదాడ మీదుగా విజయవాడ అక్కడ నుండి భద్రాచలం మీదుగా సైకిల్ యాత్ర కొనసాగుతుందన్నారు. సైకిల్‌యాత్రకు స్వాగతం పలికిన వారిలో వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్, కె.వి.చలపతిరావు తదితరులున్నారు.



## బిఆర్ఎస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

గరిడేపల్లి మార్చి 21 ప్రభాతవార్త

గరిడేపల్లి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణనాయక్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరుగు గరిడేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ మండలపార్టీ అధ్యక్షులు జోగు అరవిందరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కవంతుల పార్థసారధి, పిఏసిఎస్ చైర్మన్లు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు మండవ నాగేశ్వరరావు, మండలపార్టీ మహిళ అధ్యక్షురాలు గండె వినోద , మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డుమెంబర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

## - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని

అడవిదేవులపల్లి మార్చి 21 ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కాళిందిని అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంను ఆమె సందర్శించి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండలంలోని నర్సరీలలో షెడ్‌నెట్‌లు ఏర్పాటు చేసి మొక్కలు వందశాతం పెంచాలని, జూన్ మొదటివారం వరకు ప్రభుత్వ స్థలంలో అవెన్యూ, విద్యాసంస్థలలో ప్లాంటేషన్‌ను చేయించాలన్నారు. మండలంలో శ్రీనిధి బకాయిలు జిల్లాలో మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ బకాయిలు ఎక్కువ శాతం కొందరు అంగన్‌వాడీ టీచర్లు, డీలర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది వారినుండి వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. కరువు పనికి కూలీలకు తగ్గట్టుగా పని కల్పించి గ్రామపంచాయితీకి లేబర్ రిపోర్ట్ పెంచాలని కోరారు. 60శాతం లేబర్ వర్క్ చేస్తే 40శాతం మెటీరియల్ కాంపోనెంట్‌తో గ్రామం అభివృద్ధి చెందుటకు ఆస్కారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మహ్మద్‌షరీఫ్, ఎంపివో లలిత, ఏపిఎంలు, వీఏవోలు, అంగన్‌వాడీ టీచర్లు, సిసిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపివోలు తదితరులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

అడవిదేవులపల్లి మార్చి 21 ప్రభాతవార్త



పోషణ పక్వాడలో భాగంగా అడవిదేవులపల్లి గ్రామం ముల్కచర్ల అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్‌సూపర్‌వైజర్ నాగమణి ఆధ్వర్యంలో చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి వంటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రతి కుటుంబం చిరుధాన్యాలు వాడాలని, కెమికల్ లేకుండా ఆర్గానిక్ పంటలతో లభించే ఈ చిరుధాన్యాలతో మానవ శరీర నిర్మాణానికి సరిపడా విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా లభిస్తాయన్నారు. కావున చిరుధాన్యాలను ప్రతిరోజు జావ, రొట్టెలుగా ఆహారంగా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, శోభ, రమాదేవి, రేణుక, కిశోర బాలికలు, గర్భిణీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి



చిట్యాల రూరల్, మార్చి 21 ప్రభాతవార్త

అకాల వర్షం, వడగండ్లతో పంట నష్టం జరిగిన రైతులకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో ఆదివారం కురిసిన అకాల వర్షం, వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను ఆయన మంగళవారం పరిశీలించారు. పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కక్కిరేణి బొందయ్య, రత్నం పుష్ప నర్సింహ, ఉపసర్పంచ్ బాతరాజు రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పంతంగి మధనాచారి, మారగోని శివశంకర్‌గౌడ్, నాయకులు యాకారి నరేందర్, మారగోని శివశంకర్‌గౌడ్, నాయకులు యాకారి నరేందర్, బల్గూరి సైదులు, నమ్ముల అనిల్, ఆవుల యాదయ్య, సైదులు, నర్సింహ, కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 21 ప్రభాతవార్త

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు,లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే లక్ష విరాళం

చిట్యాల రూరల్, మార్చి 21 ప్రభాతవార్త



చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణ పనులను మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి తన వంతుగా ఒక లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. అలాగే యాదవ సంఘానికి భవనం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. దేవాలయం ఆవరణలో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కక్కిరేణి బొందయ్య, ఉపసర్పంచ్ బాతరాజు రవీందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు పంతంగి మదనాచారి, నాయకులు ఆవుల యాదయ్య, యాకారి నరేందర్, బల్గూరి సైదులు, సైదులు, నర్సింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆలయంలో శేపూరి ప్రత్యేక పూజలు

చిట్యాల రూరల్, మార్చి 21 ప్రభాతవార్త

చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు స్వగృహంలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ, ఎల్లమ్మ, ఉప్పలమ్మ దేవతల పండుగలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసి, కౌన్సిలర్ శేపూరి రవీందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతల ఆశీస్సులతో పాడిపంటలు అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా బుద్దుడు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు ఇస్తారి, పల్లపు బజారు, గంజి గోవర్ధన్, పాకాల దినేష్, రావుల వెంకన్న, ఉయ్యాల లింగస్వామి, ఈదుల పవన్, చింతకాయల రాము, పాలకూరి వెంకన్న, లింగయ్య, రామకృష్ణ, లక్ష్మీనర్సింహ, వెంకటేష్, కొండలు, నోవేందర్, శివ, రాకేష్, సాయి, పవన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

చిట్యాల రూరల్, మార్చి 21 ప్రభాతవార్త

ప్రభుత్వ వైఫల్యంతోనే టిఎస్‌పిఎస్‌సి పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకయ్యాయని, పేపర్ లీకేజీ ఘటనపై విచారణ కమిటీ వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలన్నారు. పేపర్ల లీకేజీ వ్యవహారంలో దోషులను కఠినంగా శిక్షించాలని మంగళవారం ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు.



# అండర్‌పాస్ వంతెన వద్ద మురుగు నీరు నిల్వకుండా చూడాలి

చిట్యాల రూరల్, మార్చి 21 ప్రభాతవార్త

వెలిమినేడు గ్రామంలోని జాతీయ రహదారి పక్కన మురుగు కాలువ నిర్మాణం సక్రమంగా చేపట్టకపోవడంతో పబ్లిక్ అండర్ పాస్ వంతెన వద్ద మురుగు నీరు నిలుస్తుందని, దీంతో ఆ గ్రామ ప్రజలు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంపిటిసిల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు దేశబోయిన స్వరూప నర్సింహా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలోని జాతీయ రహదారి వెంట అసంపూర్తిగా ఉన్న మురుగు కాలువ నిర్మాణం సంపూర్తిగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఎం, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిల్వ ఉన్న మురుగు నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగు నీరు రోజులుగా అండర్‌పాస్ వంతెన వద్ద నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుందని సమీపంలోని ప్రజలు విష జ్వరాలు, పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు నిల్వ ఉండడంతో విద్యార్థులు రహదారిపై నుండి వస్తున్నారని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యను తాతా ్కలికంగా పరిష్కరిస్తున్నారని కొన్ని రోజుల తరువాత మళ్లీ అదే పరిస్థితి కొనసాగుతుందని, శాశ్వత పరిష్కారం మాత్రం చూపడం లేదని




వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మురుగు కాలువకు శాశ్వత పరిష్కారం చూపాలని, లేని పక్షంలో జాతీయ రహదారి దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ డివిజన్ ఉపాధ్యక్షుడు దేశబోయిన నర్సింహా, నాయకులు ఆరూరి పవన్, శివ, బాలకృష్ణ, కిరణ్, ఉపేందర్, స్వామి, కిష్టయ్య, నర్సింహ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర నిందితుల అరెస్టు

ప్రభాతవార్త - నల్లగొండ



నకిలీ బంగారాన్ని నిజమైన బంగారం చూపుతూ నమ్మించి మోసం చేస్తున్న ముగ్గురు అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ అపూర్వరావు తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన పంచారామ్, గులాబ్‌రామ్, ఉమారంలు రాజస్థాన్‌లో ప్లాస్టిక్ పూల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తూ ఉండే వారని, వ్యాపారంపై వచ్చే సంపాదన సరిపోకపోవడంతో అమాయక వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని మోసం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 2న నిందితులు పంచారాం, ఉమారంలు కొండమల్లేపల్లి మండలంలోని అంగడిపేట గ్రామంలోని ధర్మరాజు కిరాణ దుకాణాన్ని సందర్శించి వె ండి నాణెం బిల్లలు చూపించి కొనమని అడగగా సదరు దుకాణం యజమాని నిరాకరించాడు. మళ్లీ 5వ తేదీన నిందితులు అదే కిరాణ దుకాణం యజమాని ధర్మరాజు, అతని భార్య అభినయకు గుంటూరులో కూలీ పనులకు వెళ్లి బేస్‌మెంట్ తవ్వగా మాకు బంగారు హారం దొరికిందని సుమారు కెజిన్నర ఆభరణాన్ని చూపించారు. ముందుగా రెండు ఒరిజినల్ బంగారు బంతులను బంగారు హారం నుండి తీసి ధర్మరాజుకు ఇవ్వగా అతను తనకు తెలిసిన కమ్మరి వద్ద బంగారు బంతులను చెక్ చేయగా అవి నిజమైన బంగారమని పేర్కొన్నారు. 8వ తేదీన షాపు యజమాని ధర్మరాజు మొబైల్ నెంబర్‌కు నిందితులు ఫోన్ చేసి రూ. 3 లక్షలు తీసుకుని దేవరకొండకు రమ్మని తెలియజేశాడన్నారు. ధర్మరాజు సాయంత్రం సమయంలో తన భార్యతో కలిసి దేవరకొండకు వెళ్లగా అక్కడ నిందితులు నకిలీల బంగారం అప్పగించి నిందితులు రూ. 3 లక్షలు తీసుకుని గుంటూరు జిల్లా బిజినేపల్లికి వెళ్లిపోయారని తెలిపారు. అదే రీతిన పూరీ శేషయ్య వద్దకు వెళ్లి నకిలీ బంగారాన్ని ఇచ్చేందుకు రూ. 3 లక్షలు అడిగారు. శేషయ్య నకిలీ బంగాయమని గుర్తించి వారి వివరాలు అడిగి తెలుసుకుని డబ్బు తీసుకువస్తానని చెప్పి వారిని దుకాణంలో కూర్చోమని చెప్పి కొండమల్లేపల్లి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితులను పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన దేవరకొండ డిఎస్పీ నాగేశ్వరరావు, సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ వీరబాబు, సతీష్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# యువత సన్మార్గంలో నడవాలి

నార్కట్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త




నేటి సమాజంలో యువత యొక్క పయనం ఎటువైపు కొనసాగుతుంది అన్నది తెలుసుకుని వారికి సరైన దారి చూపించాలని భారత ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో సమగ్ర వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి స్పష్టమైన గణాంకాలను అందజేయాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం మహాత్మాగాంధీ యునివర్సిటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ అధికారులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమం ద్వారా భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు 15 నుండి 29 సంవత్సరాల వయస్సులో ఉన్న నిరక్షరాస్యులు, నిరుద్యోగుల వివరాలను సర్వే ద్వారా సేకరించి అందజేయాలని తెలిపారు.ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపులో భాగంగా గ్రామాలలో నిర్వహించాల్సిన సర్వేపై శిక్షణ అధికారులు ఎస్.స్వామి, డా॥కే.ప్రేమ్ సాగర్‌లు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణారావు, ఓఎస్‌డి అలువాల రవి, ఎన్ఎస్ఎస్ కన్వీనర్ పి.మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్నదానం

నార్కట్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త




ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి నెల జరిగే అమావాస్య జాతరకు వేలాదిగా తరలి వచ్చే భక్తుల కొరకు యల్లారెడ్డిగూడెం శ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం ట్రస్టు మరియు వృద్ధాశ్రమం వారు గత కొంత కాలంగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఆర్యవైశ్య సత్రం అయినప్పటికీ భక్తులందరికీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భగవంతుని సేవ చేసుకుంటున్నారు.కార్యక్రమంలో భాగంగా మంగళవారం అమావాస్య సందర్భంగా సత్రం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు భోజనాలను వడ్డించారు.ఆర్యవైశ్యులకు ప్రత్యేక వసతి సౌకర్యాలతో పాటు వృద్ధాశ్రమం కూడా కలదని ట్రస్టు నిర్వాహకులు రంగా శేఖర్, మీలా సోమయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో దాచేపల్లి రంగయ్య, పాల్వాయి భాస్కరరావు, నల్లగొండ శ్రీనివాస్, కందగట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీని జయప్రదం చేయాలి

నార్కట్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త



బిజెపి ప్రభుత్వంలో మోదీ నాయకత్వంలో దేశంలో అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి ఏప్రిల్ 5న నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల పిలుపునిచ్చారు.మంగళవారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోరి సిపిఐఎం కార్యాలయంలో ఛలో ఢిల్లీ కార్యక్రమ కరపత్ర ఆవిష్కరణ చేసి మాట్లాడారు.తెలంగాణ రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను తెలపాలని కోరారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా అందరికీ వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని , కాకులను కొట్టి గద్దలకేసిన చందంగా దేశ సంపదను కార్పోరేట్లకు దోచి పెట్టే విధానాలపై ,మతోన్మాద రాజకీయాలపై ప్రజలు సమరశంఖారావం పూరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, నారబోయిన శ్రీనివాస్, సిపిఐఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, జాల యాదమ్మ, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పంచాంగం ఆవిష్కరణ

నార్కట్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త



శోభకృత్ నామ సంవత్సరం అందరికీ శుభం కలుగజేయాలని నార్కట్‌పల్లి గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వర్రబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ సిద్ధాంత కర్త శ్రీ బేథోజు సత్యనారాయణ శాస్త్రి రచించిన నూతన పంచాంగాన్ని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు పెందోట సోముతో కలిసి ఆవిష్కరించారు.మన తెలుగు వారి సాంప్రదాయం సంస్కృతికి ప్రతీక పంచాంగమని, ప్రతి ఒక్కరి జీవితంలో అన్ని విధాలుగా ఉపయోగపడేది పంచాంగమేనని వారు అన్నారు.కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చొల్లేటి బ్రహ్మాచారి, సలహాదారులు చొక్కళ్ల పుష్పగిరి, వైస్ చైర్మన్ గంటోజు రమేష్, ప్రధాన కార్యదర్శి చొల్లేటి శ్రీనివాసాచారి, టీఆర్ఎస్ నాయకులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ సిరివంగి స్వామి, దేవాలయ ధర్మకర్తలు భిక్షమాచారి, పిన్నోజు రామాచారి, కంచర్ల జానయ్య, ఉపేందర్, ప్రజ్ఞాపేరం శివశంకర్, అందోజు మహేందర్, గడగోజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమావాస్య జాతర

నార్కట్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల మానసిక ప్రశాంతత మరియు కోరిన కోరికలను తీర్చే కల్పతరువుగా చెప్పుకునే అమావాస్య జాతర చెర్వుగట్టులో భక్తుల జనసందోహంతో భక్తిశ్రద్ధలమధ్యజరుగుతుంది.అనేక ప్రాంతాలనుండి వచ్చిన భక్తులతో గట్టు ప్రాంతమంతా కిటకిటలాడింది.భక్తులు పంచాక్షరీ నామస్మరణలతో ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.మానసిక ప్రశాంతత మరియు అనుకున్న కార్యాలు నెరవరడానికి భక్తులు ఈ పూజా కార్యక్రమాలను వీక్షించి రాత్రి జాగారం చేసి ఉదయాన్ని స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు.భక్తులు మూడు, ఐదు,పదకొండు అమావాస్యలు స్వామిని దర్శించుకునే మొక్కులు మొక్కుకుని ఫలితాలు అందగానే మొక్కులు చెల్లించుకుంటారని, స్వామి వారు అత్యంత మహిమాన్వితమైన వారు, భక్తుల న్యాయపరమైన కోరికలను తీర్చే భక్తసులభుడు రామలింగేశ్వర స్వామి అని ప్రధానార్చకులు తెలిపారు.కార్యక్రమాలలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ఆలేరు, మార్చి 21, (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ బారతదేశంలో కేటాయించిన ఆరు మెగా టెక్స్‌టైల్ పార్కుల్లో ఒక టెక్స్‌టైల్ పార్కును మన తెలంగాణ రాష్ట్రానికి కేటాయించినందుకు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి నరసింహులు ఆధ్వర్యంలో మంగళవారం రోజున నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పార్కును మన తెలంగాణ రాష్ట్రానికి కేటాయించి, కొన్ని వేల మందికి ఉపాధి కల్పన కలిస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఇది చాలా గర్వకారణమైన విషయం అని, అది ముఖ్యంగా పద్మశాలిలకు ఎంతో గర్వకారణం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బదుగు బహంగీర్ ప్రధాన కార్యదర్శి కటకం రాజు ఉపాధ్యక్షులు ఎలగందుల రమేష్ కోశాదికారి బాంబే రవి, కార్యదర్శి కుడికాల మురళి సీనియర్ నాయకులు తోట వెంకటయ్య, కటకం నందనం, పత్తి రాములు, బందెల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్‌పథకంలో చేరాలి: సంకినేని వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్, మార్చి 21, (ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరాలని దీని ద్వారా 5 లక్షల ఉచిత వైద్యం పొందుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం మండల పరిధిలోని దూపహాడ్, చీదేళ్ల గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒకటేనని ఎన్నికల ముందు గాని, ఎన్నికల తర్వాత గాని పొత్తులు పెట్టుకునే పార్టీలేలని అన్నారు. నియోజకవర్గంలో నైనా రాష్ట్రంలోనైనా బీఆర్ఎస్ పార్టీని ఓడించాలంటే భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోకల రాములు, మండల ఇంచార్జి పోకల వెంకటేశ్వర్లు, నాయకులు సలిగంటి వీరేందర్, గజ్జెల వెంకట రెడ్డి, మన్మదరెడ్డి, వెన్న సైదిరెడ్డి, జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్తి సతీష్, గోపగాని కృష్ణ, నరహరి రమణారెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరేనా : గ్యార నరేష్

ఆలేరు, మార్చి 21, (ప్రభాతవార్త):



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పేదల సొంతింటి ఇంటి కల నెరవేరేనా అని వైయస్సార్ టీపీ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి గ్యార నరేష్ మండిపడ్డారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇళ్లను సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ ఒక నియంత పాలన కొనసాగిస్తూ దళితులకు మూడెకరాల ఎకరాల భూమి లేదు, దళిత బంధు లేదు, నిరుద్యోగ భృతి లేదు, సంక్షేమ పథకాలు పేరుతో అన్ని వర్గాలను ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ జానీమియా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎర్ర శేఖర్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చాగంటి పురుషోత్తం, మండల కార్యదర్శి గార కుమారస్వామి, శ్రీరాములు, నవీన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు

## లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ అధ్యక్షుడుగా రామ్మూర్తి

ఆలేరు, మార్చి 21, (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ కేంద్రంలో లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికలు స్థానిక కమలమ్మ జనార్దన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం రోజున అధ్యక్ష ఎన్నికకు 70 మంది సభ్యత్వం గాను మండల రామ్మూర్తికి 50 మంది మద్దతు తెలుపగా 20 మంది మహమ్మద్ మక్బుల్ మద్దతు తెలిపారని రామ్మూర్తి చెప్పారు. నూతన లైట్ మోటార్ వెహికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా రామ్మూర్తి రెండోసారి గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహ కరించిన పెద్దలకు నాతోటి మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్య వాదాలు తెలుపుతూ, లైట్ మోటార్ అసోసియేషన్‌ను బలోపేతంకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్, మార్చి 21, (ప్రభాతవార్త):



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరాలను ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ మాతంగి సోమ నర్సయ్య, ఎమ్మార్వో జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిరా పంచాయితీ కార్యదర్శి బాణాల మదుసుదనరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్, మార్చి 21, (ప్రభాతవార్త):



కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచిపెట్టే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించడమే కార్మికుల లక్ష్యం అని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని లింగాల గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని హెచ్చరిస్తూ తలపెట్టిన సీఐటీయు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మజ్దూర్ కిసాన్ సంఘర్షణ ర్యాలీకి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని 1979 వలస కార్మికుల చట్టం 1996 భవన నిర్మాణ కార్మిక చట్టం 1998 సెస్ చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు రణపంగ వెంకన్న, జానీ, పుల్లయ్య, రాములు, జార్జి సైదులు, సీమోను విద్యాసాగర్, కృష్ణయ్య, రమేష్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయంలోనే దేశంలో అభివృద్ధి: పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్, మార్చి 21, (ప్రభాతవార్త):



దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ హయంలోనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం హాత్ సే హాత్ జోడో మహాపాదయాత్రలో అనంతారం గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి మాట్లాడారు. కులమతతత్వ బీజేపీ పార్టీని కేంద్రంలో గద్దెదించాలని బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు లెక్కలేనన్ని సార్లు పెట్రోల్, డీజిల్ గ్యాస్ రేట్లు పెంచి మధ్యతరగతి జీవితాలతో ఆటలాడుతున్నారని ఆరోపించారు. పేద ప్రజల కడుపు కొట్టి ధనవంతులను కోటీశ్వరులుగా చేయటం కోసం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని ఇలాంటి వారికి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తనను ఆశీర్వాదిస్తే సూర్యాపేట నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచుపల్లి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు కొండేటి పవన్, గద్దల నాగరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు యాట ఉపేందర్, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, కుందూరి వెంకటరెడ్డి, దాసరి మట్టయ్య, యాట ఉపేందర్ మలిగిరెడ్డి సంజీవరెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, మాధవరావు, బండి శ్రీకాంత్‌రెడ్డి, అబ్రహం పాల్గొన్నారు.

## మహిళ ఆరోగ్య ఆకస్మిక తనిఖీ

నూతనకల్, మార్చి 21, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. శ్రీ హరికృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆరోగ్యపట్ల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య కేంద్రంని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రతరెడ్డి, తారమ్మ చిన్ని ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉగాది ఉత్సవాలు

అర్వపల్లి, మార్చి 21, (ప్రభాతవార్త):



జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం శోభకృత్ నామ సంవత్సరం ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను మామిడి తోరణాలతో పూలతో అలంకరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సాటిక సుధాకర్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖదు:ఖాలు, సంతోషాలు, కష్టాలు ఉంటాయని, వాటిని అన్నింటిని సమపాలనలో చూడాలన్నారు. వాటికి సంకేతమే ఉగాది పచ్చడి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పగిళ్ల సైదులు, రత్నావత్ సుగుణ, గౌలికార్ ఇందిర, బొల్లేటి వెంకటేశ్వర్లు, ఎల్లట్ల మధుసుదన్‌రావు, గుంటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాల్సిందే

## అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించబోం -జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి

గుండాల ప్రభాతవార్త:

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం ఎంత ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని పాచిల్ల గుండాల గ్రామాల్లో గ్రామ పంచాయతీల సారధ్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను స్వయంగా పరిశీలించారు. పాచిల్ల గ్రామంలో నర్సరీ నిర్వహన తీరు సక్రమంగా లేదని జిల్లా కలెక్టర్ వ్యక్తం చేశారు. అనంతరం గుండాల నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు స్మశాణ వాటిక, పల్లెప్రకృతి



వనాన్ని, గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయని తుర్కలశాపురం గ్రామపంచాయతీ నిర్వాకంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, తహసిల్దార్ జ్యోతి, ఎంపీడీఓ శ్రీనివాస్, సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ప్రత్యేక తరగతులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున, ప్రత్యేక తరగతులలో ఉపాధ్యాయులు బోధించిన అంశాలు విని శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నల్లగొండ పట్టణంలో ఆర్.పి. రోడ్డులో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం గం.4.30ని.ల వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినులతో మమేకమై పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం అవుతున్నారు. ప్రశ్న పత్రాలు ఏ విధంగా వస్తాయి. ప్రశ్నలకు చాయిస్ వుంటుందా తదితర విషయాలు అడిగి వరు చెప్పిన



సమాధానాలతో సంతృప్తి చెందారు. తరగతి గదిలో శ్రద్ధగా ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు వింటూ చదివి నోట్ చేసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు తమపై వుంచిన నమ్మకం నిలబెట్టుకొని పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఎం.ఈ.ఓ నర్సింహ్మ, జిల్లా కామన్ బోర్డ్ సెక్రటరీ కె. శ్రీనివాస్‌లు ఉన్నారు.

# కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

కోదాడ రూరల్, మార్చి 21 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, జిల్లా ఇంచార్జి రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపి మరింత చైతన్యపరిచేందుకు పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. రోజు రోజుకు శృతి మించుతున్న బిజెపి దురా గ్గాలను ఎండగట్టి ఎక్కడికక్కడ బిఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని అందుకు కార్యకర్తలే ప్రధాన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కోదాడ నియోజకవర్గంలో 68 వేల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు ఉన్నారని, వారందరూ ఏకమై గొంతు తెరిస్తే ప్రత్యర్థులు పరారవడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడానికి మండలానికి ఒకటి, పట్టణంలో రెండు నుండి మూడు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి 2500 కుటుంబాలు, 5 వేల మంది చొప్పున, పట్టణంలో 5 వేల మంది చొప్పున బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు




హాజరవుతారని తెలిపారు. ఏప్రిల్ 20వ తేదీలోపు ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేయాలని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, సత్యబాబు, అల్తాఫ్ హుస్సేన్, బుర్ర పుల్లారెడ్డి, కొండా సైదయ్య, పల్లా నర్సిరెడ్డి, గింజుపల్లి రమేష్, తొగరు రమేష్, శీలం సైదులు, చందు నాగేశ్వరరావు, ఎంపిపిలు కవితారెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు, బిందు నరేందర్‌రెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, జడ్పీటీసిలు కృష్ణకుమారి, నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్, బాణాల కవిత నాగరాజు, జానిమియా, కాసాని వెంకటేశ్వర్లు, దొడ్డ సురేష్, ఆరె లింగారెడ్డి, బజ్జూరి వెంకట్‌రెడ్డి, భట్టు శివాజినాయక్, వెంపటి మధు, ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, సొసైటీ చైర్మన్లు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

గుండాల ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్యం మహిళ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడానికి వస్తున్న సమాచారాన్ని గోప్యంగా ఉంచారు. కలెక్టర్ అకస్మాత్తుగా స్థానిక పిహెచ్‌సిలో ప్రత్యక్షం కావడంతో ఆరోగ్య శాఖ సిబ్బంది గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. ఆరోగ్య మహిళా కార్యక్రమాల ద్వారా ఎంతమంది రోగులను పరీక్షించారో, వారి నుంచి పరీక్షలు ఎన్ని సేకరించారో, వాటి ఫలితాలు ఎంతమందికి అందాయోనన్న వివరాలు ఆరా తీయడంతో కొంతసేపు సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. సమాచారం తెలుసుకున్న ఎంపీపీ అమరావతి శోభన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. మండల కేంద్రానికి 108 వాహనాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వారు విన్నపించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి, ఎంపీడీఓ శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ హైమావతి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ శంభులింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు

రామన్నపేట, మార్చి21 ప్రభాతవార్త



మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ శంభులింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహోత్సవాలలో భాగంగా మంగళవారం రథోత్సవ వేడుకలు వైభవంగా కనుల పండువగా జరిగాయి. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాల అనంతరం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించిన ప్రత్యేక రథంపై గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కోలాట ప్రదర్శనలు, భజనలతో భక్తులు ఊరేగించారు. మహిళలు రథం ముందు నీళ్ళు ఆరబోసి మంగళహారతులతో ఉత్సవ మూర్తులకు స్వాగతం పలికారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం నిర్వహించిన 1993-94 ఎస్.ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఎడ్ల మహేంధర్‌రెడ్డి, ఎం,పి,టీ,సిలు తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, ఉపసర్పంచి రవ్వ అనసూయ, ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కనుతాల శశిధర్‌రెడ్డి, ఉపాద్యక్షుడు మొగిలి లింగయ్య, సహాయ కార్యదర్శి తాటిపాముల స్వామి, ఠాకూర్ బలరాంసింగ్, సభ్యులు గంజి రంగయ్య, రావీటి సతీష్, జువ్వగోని మధు, బర్ల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా కరపత్రాన్ని అవిష్కరించిన జిల్లా ఎస్పీ అపూర్వ రావు



హాలియా, ప్రభాతవార్త. మార్చి 21:

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నిరుద్యోగులకు బాసటగా నిలుస్తూ విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకే పౌండేషన్ వారి అధ్వర్యంలో ఈనెల 24వ తేదీన హాలియాలోని అకాంక్ష హైస్కూల్ నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కర పత్రాలను జిల్లా ఎస్పీ కె.అపూర్వ రావు మంగళ వారం అవిష్కరించారు. ఈస ందర్భం గా మాట్లాడుతూ గ్రామీణ నిరు ద్యోగ యువత కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వ హించడం అభి నం దనీయమన్నారు. కార్య క్రమంలో నల్లగొండ పట్టణ పౌండేషన్ ఇన్‌చార్జ్ కందగట్ల సం దీప్ కుమార్, పౌ ండేషన్ సభ్యులు మన్నెం కోటి తదితరులు పా ల్గొన్నారు.







